


"ఏం [illegible] వచ్చింది!!"

పరీక్ష పేపర్లు దిద్దుతున్న ప్రేమ తలెత్తి చూసింది గుమ్మంలో ఇంటివారబ్బాయి నిలబడి ఉన్నాడు

"వస్తున్నాను పద!" పేపర్లు ఎగరకుండా వెయిట్ పెట్టి ఇంటి వాళ్ళ డ్రాయింగ్ హాల్లోకి నడిచింది ప్రేమ

రిసీవర్ చేతిలోకి తీసుకుని "హలో" అంది

"ప్రేమా!" అంటూ వాసు కంఠం విని పలికింది "ఏం? ఇంకా టైమవ్వలేదా? మా ప్రోగ్రాం ఆలస్యమవుతుందా?"

ప్రేమకు దిద్దవలసిన పేపర్లు గుర్తుకు వచ్చాయి "పేపర్లు దిద్దుకోవాలిరా! రేపటికే ప్రిన్సిపాల్ ఇవ్వమంది"

"నీ ఇష్టం మరి! ఇవాళ హరికృష్ణ గారు వస్తున్నారు ఇవాళ్టి ప్రోగ్రాంలో ఆయనది ముఖ్యమైన ఐటమ్. అతన్ని చూడాలని ఎన్ని రోజుల నుంచో అంటున్నావు కదా! ఈ అవకాశం మళ్ళీ ఇప్పట్లో రాక పోవచ్చు"

వాసు ఫ్రెండ్ హరికృష్ణని చూడాలని ఎన్ని రోజుల నుంచో అనుకుంటున్న మాట నిజమే కాని మరి పేపర్లో?.. ప్రేమ ఒక్క నిముషం ఆలోచించింది "సరే! వస్తానురా! ఎన్ని గంటలకి మొదలవుతుంది"

"సరిగ్గా ఏడు గంటలకు తప్పకుండా రా!" వాసు ఫోను పెట్టేశాడు

క్లబ్బు ఆవరణలో కాలు పెట్టేసరికి వాతావరణం చాలా హడావిడిగా ఉంది స్కూటర్లు, కార్లు క్రమం లేకుండా అడ్డదిడ్డంగా ఆపేసి వున్నాయి మైకు అరేంజ్ మెంటు సరి చూస్తున్నట్టుగా గరగర శబ్దాలు వినిపిస్తున్నాయి

ప్రేమ ఖాళీగా ఉన్న జాగా చూసుకుని కూర్చుంది వచ్చిన వాళ్ళు చాలా కొంచెం మందే ఉన్నారు తుఫాను బాధితుల సహాయార్థం ఏర్పాటు చేసిన ఈ 'షో'కి పది రోజుల ముందు నుంచే టికెట్స్ అమ్మారు ఇలా ప్రోగ్రాములిప్పుడిప్పుడే నేర్చుకుంటున్న వాళ్ళు వాళ్ళ విద్యల్ని ప్రదర్శించి అలా పోగయిన డబ్బు ఏ ప్రేమ సమాజానికో, వార్ ఫండ్ కో, వరద బాధితులకో ఇస్తూ ఉండటం వాసు స్నేహితులకి అలవాటే

**పెద్దకథ మొదటి భాగం**

ఏడుగంటలు దాటినా ఏవో ఏర్పాట్లు ఇంకా పూర్తి కావట్లేదు ప్రోగ్రాం మొదలయ్యే సూచనలేమీ లేవు స్టేజిమీద లైటింగ్ అరేంజ్ మెంట్ అయిపోయింది. మైక్ సరిగా ఉందో లేదోనని చిటికెలు వేసి సరి చూస్తున్న మోహన్ ప్రేమను గమనించి స్టేజ్ మీద నుంచి గెంతి పరిగెత్తుకుంటూ దగ్గరికి వచ్చాడు

"ఏమక్కా! ఈమధ్య మా ప్రోగ్రామ్స్ కి రావటం మానేశావు ఉన్న నలుగురు ప్రేక్షకుల్లో ఒకళ్ళు తగ్గిపోతే మాకు ఉత్సాహం ఎలా వస్తుందనుకున్నావు?"

"చదువు సంధ్యలు మానేసి ఇవేం బుద్ధులయ్యా మీకు? ఇలాంటి దేశ సేవ చేసేవాళ్ళు చాలా మందే ఉన్నారు మీరు ముందు చదివి ఉద్ధరించండి చాలు"

మోహన్ బుంగమూతి పెట్టాడు. "అన్యాయమక్కా! ఇంత కళా సేవ చేస్తుంటే తిడతున్నావు."

ప్రేమ నవ్వింది "ఇంతకీ ఇవాల్టి మీ కలెక్షన్ ఎంత?"

"ఆరువందలపైనే అంటున్నాడు వాసు. ఓ పాతిక రూపాయలు ఖర్చులు తీసేసినా

మిగతాది తుఫాన్ బాధితులకి పంపించేస్తాం."

ఇంతలో స్టేజీ మీంచి ఎవరో మోహన్ని పిలవటంతో వెళ్ళిపోయాడు.

ప్రోగ్రాం మొదలెడుతున్నట్టున్నారు. ప్రోగ్రాం లిస్టు పట్టుకుని వాసు మైక్ ముందుకు వచ్చాడు.

"గుడ్ ఈవినింగ్ లేడీస్ అండ్ జంటిల్‌మెన్ ఈ ప్రోగ్రాం మేము ఎందుకు వేస్తున్నామో మీకందరికీ తెలుసు. కొద్ది రోజుల క్రితం వచ్చిన తుఫానుకి చాలామంది ఆశ్రయం కోల్పోయి, అన్నీ పోయి నిరాధారులై అనాథలైపోయారు. వారి సహాయంగా మా కున్న కొద్దిపాటి కళల్ని ప్రదర్శించి మీకు వినోదం కలిగించడానికి ప్రయత్నం చేస్తాం. కనుక అనుభవంలేని, చిన్న వయసు వాళ్ళయిన మా యూత్ అసోసియేషన్ సభ్యులను ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నాం. ఒకవేళ మధ్యలో మీకు బోర్ కొట్టినా ఓపికగా తిలకించి మా ప్రయత్నాన్ని సఫలం చేయమని మా మనవి. ఇప్పుడు ముందుగా ప్రార్థన వింటాం."

మోహన్ మైక్ ముందుకి వచ్చి గొంతు సవరించుకుని "శుక్లాంబరధరం విష్ణుం?" అంటూ బొంగురుగా శ్లోకం చదివాడు.

"ఏం నాయనా! ప్రోగ్రాం అంతా కూడా ఇలాగే ఉంటుందా బొంగురుగా?" ఆడియన్స్‌లో ఎవరో కొంటె కుర్రాడు వెనకనుంచి అరిచాడు.

అందరూ ఫక్కుమన్నారు.

వాసు మళ్ళీ మైక్ ముందుకి వచ్చాడు.

"మీరు దయచేసి నిశ్శబ్దంగా ఉండాలని మా మనవి. నేను ముందే మనవి చేశాను. ఇప్పుడు శ్రీ హరికృష్ణగారు గిటార్ వాయిస్తారు. ఆతని గురించి రెండుముక్కలు పరిచయం చేస్తే మీకేమీ అభ్యంతరం ఉండదనుకుంటాను. మీలో చాలామంది శ్రీ హరికృష్ణగారిని చూసి ఉండకపోవచ్చు. కాని ఆయన పాటలు అందరికీ సుపరిచితమే. ముఖ్యంగా ఆయన రాసిన 'పడవ' పాటను తరచు రేడియోలో వినిపిస్తూ ఉంటారు. ఈయన రాసిన జానపద గీతాలు ఎక్కువగా ప్రజాదరణ పొందాయి. మంచి గాయకులు కూడా. గిటార్ వాయిస్తారు. ప్రథమంగా స్టేజీమీద గిటార్ వాయించటానికి మా స్నేహితుల పట్టుదల వల్ల అంగీకరించారు.

# ప్రేమించు ముక్తికై

ఆయన వాయిద్యానికి ఎన్ని మార్కులు వేస్తారో ప్రేక్షకులే నిర్ణయించాలి."

తెల్లగా మల్లెపూవులా ఉన్న పైజమా దానిమీద రాజకుమారులు వేసుకునే చేతులకి మెడచుట్టూ ఎంబ్రాయిడరీ చేసిన గోధుమ రంగు సిల్కు జుబ్బా వేసుకుని ఒకచేతో గిటార్ పట్టుకుని హుందాగా అడుగులు వేస్తూ స్టేజీ మీదకు వచ్చాడు హరికృష్ణ. గిటార్ ఒక్కసారి శ్రుతిచేసినట్టు మీటి, ప్రేక్షకులవైపు అభివాదంగా తలవంచి వాయించటం మొదలెట్టాడు.

మనిషిని చూసే సంతోషించిన ప్రేక్షకులు వాదనం మొదలవగానే మెచ్చుకున్నట్టుగా టపటప చప్పట్లు కొట్టారు.

త్వరలో!

రాగద్వేషాలు

ప్రారంభం!

ఎన్నాళ్ళనుంచో ఊహించుకుంటున్న హరికృష్ణను చూడగానే నోటమాట రానట్టుగా అయింది ప్రేమకు. వాసు చెప్పిన దానిని బట్టి తను ఊహించుకున్న రూపానికి సరిగ్గా ఉన్నాడు. బాగా పొడుగు అనిపించే పర్సనాలిటీ. పొడుగుకి తగ్గ లావు. రంగు తక్కువే అయినా ఆ మొహంలో ఎంత ఆకర్షణ దాగి ఉంది. ఆ ఆకర్షణ నుంచి సాధారణంగా తప్పుకోవడం కష్టమే. రాజకుమారుడిలా ఠీవిగా హుందాగా ఉన్న హరికృష్ణ గిటార్ వాయించటం దగ్గరనుండి ప్రతి కదలికలో హుందాతనం కనబడుతోంది.

ప్రేమ తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కూడా మరచిపోయి ముగ్ధురాలయినట్టుగా హరికృష్ణను తదేకంగా చూడసాగింది.

గిటార్ పూర్తిగా పాశ్చాత్య సంగీతం వినిపిస్తోంది. ఆ వాయిద్యం వింటూ ఉంటే అలలమీద అలవోకగా నడిచి వెళ్తున్నంత సున్నితంగా ఉంది. నిజంగా సంగీతానికి ఎంత మహత్తు ఉంది! ఒంటరితనంలో మంచి నేస్తం కాగల సంగీతం ఎంతో అద్భుతమైనది, ఊహించలేని సుందర లోకాలకు తీసుకు పోగలదు.

గంటన్నరసేపు ప్రేక్షకుల్ని మైమరపించి ఆపేశాడు హరికృష్ణ. ఆపకుండా పదినిముషాల సేపు కొట్టిన చప్పట్లతో హాలంతా మార్మోగి పోయింది.

"తరువాత ఒక జానపద నృత్యం. ఇందాకే మీకు చెప్పాను. హరికృష్ణగారు కవి కూడాను. ఆయన రాసిన ఒక పాటను నృత్యంగా ప్రదర్శిస్తున్నాం. ఇంతవరకూ ఆయన పాటను పాడటమే కాని నృత్యం క్రింద ఎప్పుడూ వేయలేదు. ఇది కేవలం ఒక ప్రయత్నంగా వేస్తున్నాం. లైన్స్ హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులు ఈ డాన్సు చేస్తున్నారు. హరికృష్ణగారే ఈ పాట పాడుతున్నారు." వాసు వెనక్కి వెళ్ళిపోయాడు.

పదిపన్నెండు సంవత్సరాల పిల్లలు ఓ ఆరడజను మంది జాలరి వాళ్ళ వేషాలు వేసుకుని స్టేజిమీదకు వచ్చారు.

హరికృష్ణ గొంతు మృదువుగా వినిపించింది మైకులో. "ఈ డాన్సు చూసే ముందు ఓ చిన్నమాట. ఈ పాట చేపలు పట్టుకునే జాలరి వాళ్ళ మీద రాసిన పాట. అందులో సాహిత్యపు విలువల కోసం, సంగీతపు అందాల కోసం వెతక్కండి మీరు. చదువులేని, నాగరిక ప్రపంచంతో సంబంధం లేని పామరులు పాడుకునే పాట. నావ నడుపుతున్న శ్రమని మర్చిపోవటానికి పాడుకునే పడవ పాట యిది."

పాట ముందుగా వాద్య బృందం వాయించటం మొదలెట్టారు. సితార్ మీద నీటి శబ్దం సృష్టించారు.

"హైలెస్సా... హైలో... హైలెస్సా..."

ఎక్కడి నుంచో వినపడుతున్నట్టుగా మెల్లగా వినపడ్తోంది పాట దూరం నుంచి పడవ దగ్గరికి వస్తున్నట్టుగా అనిపిస్తోంది. ప్రతిస్వరానికి అనుగుణంగా అడుగులు వేస్తూ, పడవ నడుపుతున్నట్టుగా ఊగుతున్నారు పిల్లలు. హరికృష్ణ గొంతు గంభీరంగా వినిపిస్తోంది మైకులో. అందులో మాధుర్యం కంటె భావవ్యాప్తి నిండుగా ఉంది. అది నచ్చింది తన కనుక, తను

తీసుకున్న ఫీలింగ్ స్పష్టంగా పలికిస్తున్నాడు గొంతులో. పాట సాగిపోతోంది.

"ఈ గాలి సల్లంగ తోయాల
మా పడవ ముందుకు సాగాల
మబ్బు తునకల్లా ముందుకు సాగి పోవాల
హైలెస్సా... హైలెస్సా...
ఇంటికాడ ఉన్న సిన్నది ఎదురుచూస్తా
ఉంటాది.
పడవలనిండా సేపలు సూసి పరవశమై
పోతాది
తెరసాపెత్తి పడవా రేవుకాడికి పోనీరా
మాపటేలకు మల్లీ వచ్చి
సూసి కుంటమురి మన ఏట
కూటికోసమని గూటిని వదిలి
ఏటికాడికి వచ్చిన మమ్మ
సిమాశ్రది అచ్చిన్న సల్లంగ సూడాల
జనకమాలచ్చిమిమ్మి ఇష్టాలు తీర్చాల...
... ... ... ... ... ...
ఈ గాలి సల్లంగ తోయాల...
హైలెస్సా... హైలో... హైలెస్సా...

హరికృష్ణ పాడుతూంటే ప్రేక్షకులకి కూడా పడవలో వెళ్తున్న భావన కలిగింది. డ్యాన్స్ అయిపోయింది. ఆ తరువాత ఏవో పాటలు పాడారు. "సినిమా తీసి చూడు" అని హాస్యనాటిక వేసారు.

ప్రోగ్రాం అయిపోయింది. హాలు మెల్లిగా ఖాళీ అయింది. వాసు హరికృష్ణని తీసుకుని ప్రేమవైపు వచ్చాడు.

"హరీ! మీట్ మై కజిన్ సిస్టర్ మిస్. ప్రేమ. వుమెన్స్ కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పని చేస్తోంది. మీ జాతికి చెందిన శాల్తీయే. కొంచెం రసికంగా గట్రా చేస్తుంది. మంచి గాయకురాలు" వాసు పరిచయం చేసాడు.

"గ్లాడ్ టు మీట్ యు!" హరికృష్ణ చేతులు జోడించాడు.

ప్రేమ నవ్వుతూ చేతులు జోడించి పరిశీలనగా హరికృష్ణ మొహం వైపు చూసింది. ఆర్ద్రంగా ఉన్న ఆ మొహంలో పసితనంతో కూడిన అమాయకత్వం గూడు కట్టుకుని ఉంది. ఈ ప్రపంచంలోని కష్టాలు, ద్వేషాలు, అసూయలు వీటి జాడలతో సంబంధం లేనట్టుగా నిర్మలంగా ఉన్న కళ్ళు తీక్షణంగా మెరుస్తున్నాయి.

ప్రేమ నవ్వుతూ అంది "మిమ్మల్ని కలుసుకోవాలని చాలా రోజుల నుంచి అనుకుంటున్నానండీ. మా వాసు ఎప్పుడూ మీ గురించి చెప్తూ ఉంటాడు. వాడి స్నేహితులందరూ మా ఇంటికి తరచు వస్తూ ఉంటారు కానీ మీరే ఎప్పుడూ రాలేదు. మీ దర్శన భాగ్యం మాకు కలిగించదలుచుకోలేదన్న మాట."

హరికృష్ణ నవ్వాడు. "భాగ్యమా? అంత పెద్ద మాటలనకండి నేను ఈ ప్రపంచంలో చాలా అల్ప జీవిని. నాకంటే వీళ్ళు అయిదారేళ్ళు చిన్నవాళ్ళు కదండీ. అందుకని నా మీద అంతంత గౌరవాలు అనవసరంగా పెంచుకున్నారు. అలాంటివి విని మీలాంటి అమాయకులంతా బోల్తా పడిపోతారు. మీరు అభిమానాన్ని, గౌరవాన్ని నాలాంటి వాళ్ళమీద గుమ్మరించి అపాత్ర దానం చెయ్యకండి ఇక మీ ఇంటికి రాలేదని అభాండం వేశారు కదా! నిరుద్యోగిని. ఉద్యోగాన్వేషణలో ఉన్నాను. పేరుకు లాయర్నే కాని ఒక్క రోజుకూడా కోర్టు మొహం చూడలేదు. ఒక్క కేసూ వాదించలేదు. మా సీనియర్ లాయర్ ఒకసారి ఏదో కేసు నిమిత్తం ఓ పల్లెటూరు పంపిస్తే నేను అక్కడి ప్రకృతి సౌందర్యానికి పరవశించి పోయి పాటలు రాసుకుంటూ కూర్చున్నాను. దాంతో ఆయనకి కోపంవచ్చి నేను ప్రాక్టీసు చెయ్యటానికి ఏంత మాత్రం పనికిరానని పెద్ద సర్టిఫికెట్ ఇచ్చి పర్మనెంట్‌గా పాటలు రాసుకోమని ఇంటికి తోలేశారు. అలాంటిసరుకిది. మరి ఈ నిరుద్యోగి పిల్లతో కలిస్తే "అయ్యో! నా బంగారు ప్రాయం దాటిపోయిందే అని బాధ కలుగుతుంది. అయినా అప్పుడప్పుడూ పిల్లలతో కలిసి ఆ బంగారు క్షణాలు ఇలా అనుభవిస్తూ ఉంటాననుకోండి."

హరికృష్ణ ధోరణికి అందరికీ నవ్వు వచ్చింది.

వాసు అన్నాడు. "ఏమిటండీ! హరీ! అప్పుడే ముసలి వాళ్ళయి పోయినట్లు మాట్లాడుతున్నారు?"

"అవునయ్యా మరి! ముసలివాడిని కాక ఏముంది మరి! నేను సర్వీస్‌లో చేరటం రిటైర్ పోవటం కూడా జరిగింది. ఇంకా చిన్నవాడినా ఏమిటి?"

అతని మాటలకు అందరూ నవ్వారు.

"నువ్వు స్కూటర్ తెచ్చినట్టున్నావుగా మోహన్? నన్ను దింపేస్తావా?" ప్రేమ అడిగింది.


"మహా ప్రసాదం! అంతకంటేనా!"

ప్రేమ హరికృష్ణ వైపు తిరిగింది. "మీరు ఒకసారి తప్పకుండా మా ఇంటికి రండి. నా ఆతిథ్యం స్వీకరించాలి."

హరికృష్ణ అంగీకరించాడు.

* * *

దారిలో వస్తూండగా మోహన్ని అడి



# అంతరిక్ష పరిశోధనలో సోవియట్ - భారత సహకారం

సోవియట్ పక్షం, తన భారతీయ సహచరుల పట్ల తన బాధ్యతలను, వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చింది. ద్వితీయ భారతీయ ఉపగ్రహ ప్రయోగ నమూనా పూర్తికాగానే దానిని ప్రయోగించడానికి సిద్ధంగా వుంది, అని 'ఇంటర్ కాస్మోస్' కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ నికొలాయ్ నోవికోవ్ 'టాస్' విలేకరితో చెప్పారు. ఆయన బెంగుళూరులో జరిగిన సోవియట్--భారత ప్రవీణుల సంయుక్త సమావేశంలో పాల్గొన్న సోవియట్ ప్రతినిధి వర్గానికి జూన్ తొలి వారంలో నాయకత్వం వహించారు.

సోవియట్ వాహక రాకెట్‌తో ద్వితీయ భారతీయ ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి సంబంధించిన అనేక విషయాలను ఈ సమావేశం నిర్దిష్టంగా చర్చించింది. ఈ ఉపగ్రహానికి సంబంధించిన సమస్త సాంకేతిక, ఇంజనీరింగ్ విషయాలను నిశ్చయించింది. ఉభయ దేశాల ప్రవీణుల మధ్య పరస్పరం పూర్తి అవగాహనా వాతావరణంలో వ్యవహార సరళిలో, స్నేహ సమావేశం జరిగిందని నికొలాయ్ నోవికోవ్ నొక్కి చెప్పారు.

1975 ఏప్రిల్‌లో సోవియట్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తు, భారతీయ రోదసీ పరిశోధనా సంస్థల మధ్య జరిగిన ఒప్పందానికి అనుగుణ్యంగా ఉభయ దేశాల శాస్త్రవేత్తల మధ్య సహకారం కొనసాగుతూ వుందని ఆయన అన్నారు. భారతీయ రెండవ ఉపగ్రహం, మొదటి దానిలాగే సోవియట్ భూభాగం నుండి ప్రయోగించబడుతుంది. దాని బరువు 420 కిలోగ్రాములు వుంటుంది. అంతరిక్షం నుండి భూమి పరిశోధనలు సాగించడానికై యీ ఉపగ్రహం రూపకల్పన చేయబడింది.

ప్రథమ భారతీయ ఉపగ్రహం 'ఆర్యభట్ట'ను ప్రయోగించిన విధంగానే సోవియట్ వాహక రాకెట్ ద్వారా ఈ రెండవ ఉపగ్రహాన్ని భూమికి 500 కిలో మీటర్ల ఎత్తున కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. ఈ ఉపగ్రహం ప్రయోగించబడిన పిమ్మట తొలి దశలో దీనిని అజమాయిషీ చేయడానికీ, దాని నుండి సమాచారం అందుకోవడానికి సోవియట్ భూతల కేంద్రం 'బేర్ లేక్'ను భారతీయ ప్రవీణులు వినియోగించుకోవడానికి అనుమతించడం జరుగుతుంది. ఇదంతా కూడా ప్రతిఫలాపేక్ష లేకుండా ఉచితంగానే సమకూర్చడం జరుగుతూ వుందని నికొలాయ్ నోవికోవ్ చెప్పారు.

# ప్రేమించు ముక్తికై

గింది ప్రేమ. "హరికృష్ణగారు ఎక్కడ ఉంటారు ?"

"జిల్లా పరిషత్ ఆఫీసు దగ్గర ఉంటారు. వాళ్ళ నాన్నగారు పెద్ద బిజినెస్ మ్యాగ్నెట్ ఈ ఊళ్ళో."

ప్రేమ తెల్లబోయింది. "అలాగా! మరి ఈయనేంటి నిరుద్యోగినని అలా అంటారు ?"

మోహన్ నవ్వాడు "అదా! ఊరికేనే తమాషాకి హాస్యం చేస్తారు. ఆయనికి ఉద్యోగం ఎందుకు ? మాలాంటి వాళ్ళని పదిమందిని పోషిస్తారు. వాళ్ళ నాన్నగారికి ఒక్కడే అవటం వల్ల చాలా ముద్దు. అందుకని ఉద్యోగం చెయ్యమని అడిగేవారు లేరు. ఇలా కవిత్వాలూ, పాటలూ అంటూ తిరుగుతూ ఉంటాడు."

"అదృష్టవంతుడు! ఉన్న కళని ప్రోత్సహించే శక్తి అందరికీ ఉండదు." ప్రేమ దిగిపోయింది.

"అప్పుడప్పుడు రా, మోహన్" ప్రేమ ఆప్యాయంగా అంది.

"అలాగే! వస్తానక్కా" మోహన్ స్కూటర్ ఎక్కుకుని వెళ్ళిపోయాడు.

ఆ రాత్రి చాలా సేపటి వరకు హరికృష్ణ రూపం, పాట, గిటార్ వాయిద్యం ప్రేమను వెన్నాడుతూనే ఉన్నాయి.

ఆ తరువాత చాలా రోజుల వరకు హరికృష్ణ మళ్ళీ కనిపించలేదు. ప్రేమ కూడా కాలేజ్ హడావిడిలో వానుని కలవలేదు. కాని ఏ పని చేస్తున్నా, ఎక్కడ తిరుగుతున్నా అమాయకమైన హరికృష్ణ ముఖం, తీక్షణమైన ఆ చూపులు, చెవిలో మెల్లిగా పాడినట్లుగా మృదువుగా ఉండే ఆ పాట అజ్ఞాతంగా ప్రేమ చుట్టూ తిరుగుతున్నట్టుగా అనిపించేది.

ఆ రోజు కాలేజీలో స్టాఫ్ మీటింగ్ అయేసరికి సాయంత్రం 6-30 అయింది. ఇంగ్లీష్ లెక్చరర్ సుధారాణితో కలిసి ప్రేమ గేటు బయటికి వచ్చింది.

"హౌ విల్ యు గో? ప్రేమా?" సుధారాణి అడిగింది.

ప్రేమ ఒక్క క్షణం ఆలోచించింది. "ఈ టైములో బస్సులు చాలా రద్దీగా ఉంటాయి. నడవటమే బెస్ట్ పద! నడుద్దాం."

సుధారాణి బెంగాలీ. తెలుగు అసలు రాదు. ఆమె భర్త రైల్వేలో అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేస్తున్నాడు. ఇంట్లో వంటవాడు, పనివాళ్ళూ, మందీ మార్బలం చాలామంది ఉన్నారు. స్వతహాగా ఆస్తిపరులు. కాలక్షేపం లేక ఉద్యోగంలో చేరింది. ముక్కుసూటిగా పోయే మనస్తత్వం. అనవసరంగా ఇంకొకళ్ళ విషయం పట్టించుకోదు. ఎవరైనా అనవసరంగా తన జోలికి వస్తే సహించదు. ఆ కాలేజీలో ప్రేమను ఒక్కర్తే తన ధాటికి తట్టుకుని స్నేహితురాలిగా నిలబడగలిగింది. కాలక్షేపానికన్నట్టుగా మెల్లిగా నడుస్తూ లోకాభిరామాయణం మాట్లాడుకుంటూ సాగారు.

అవీ ఇవీ మాట్లాడుతున్న ప్రేమ ఎదురుగా లాపీగా అడుగులు లెక్కపెడుతున్నట్టుగా అటూ ఇటూ చూస్తూ వస్తున్న శాల్తీని చూసి చటుక్కున ఆగిపోయింది.

"హలో హరికృష్ణగారూ! ఎంత సుదినం! మళ్ళీ రాలేదు. వస్తానన్నారు." అతను కనపడిన ఆనందం అంతా కళ్ళల్లో మొహంలో ప్రతిఫలిస్తుండగా అడిగింది ప్రేమ.

ప్రేమను చూడగానే హరికృష్ణ నాలిక్కొరుక్కున్నాడు. అసలు దాదాపు ప్రేమ ఆహ్వానాన్ని మరచిపోయాడు. అన్నిసార్లు ప్రేమ రమ్మని చెప్పినా వెళ్ళటం కుదరనేలేదు.

హరికృష్ణ నవ్వుతూ బుర్ర గోక్కున్నాడు. "అబ్బే ఏమీ కారణం

లేదండీ రాకపోవటానికి! ఏమిటో తీరలేదు. దమ్మిడీ ఆదాయం లేదు. చేసే పనిలేదు. క్షణం తీరికలేదు అన్నట్టుంది నాసంగతి. సరేలెండి! నాసంగతికేం కాని మీరేమిటి! కాలేజ్ నుంచి వస్తున్నట్టుందిగా! ఇంతా లస్యం అయిందేమిటి?'' నడిచి వస్తున్నారేం?...ఆరోగ్యసాధనా!

''అన్ని ప్రశ్నలా ఒక్కసారే వేస్తే ఎలాగండీ బాబూ! మీలాగా నేనేమన్నా కవినా. చెప్పండి ఒకే మాటలో అన్ని జవాబులూ చెప్పటానికి? అన్నట్టు మీట్ సైకాలజీ అండ్ మైక్రోజ్ ఫ్రెండ్ మిసెస్ సుధారాణి. సుధా! ఈయన హరికృష్ణ. మంచి కవి, గాయకుడు. గీతాలు చాలా బాగా వాయిస్తారు.'' అంది ప్రేమ ఇద్దరికీ పరిచయం చేస్తూ.

సుధారాణి మర్యాదగా నమస్కరించి, చేతులు జోడించింది.

''ప్రేమా! నేను వెళ్ళిపోతాను. నీకు కంపెనీ లేదు కదా అని నడిచి బయలు దేరాను. నాకు క్లబ్‌లో చిన్న ఫంక్షనుంది'' అంది సుధారాణి మొహమాటంగా హరికృష్ణ వైపు చూస్తూ.

హరికృష్ణతో ఏకాంతం కోరుకున్న ప్రేమ వెంటనే సరేనంది. సుధారాణి గిర్రున మీద వెళ్ళిపోయింది.

ప్రేమ హరికృష్ణ వైపు తిరిగింది.

''ఇప్పుడు చెప్పండి కబుర్లు'' ఈ మధ్య పాటలేమన్నా రాసారా?''

హరికృష్ణ పెదవులమీద చిరునవ్వు కదిలింది ''నన్ను చూడగానే నేను కాక నాలో ఉన్న కవే జ్ఞాపకం వస్తాడు కాబోలు అందరికీ. ఎవరు పలకరించినా పాటలేమన్నా రాసారా? అనే అడుగుతారు కాని మీరెలా ఉన్నారు? అని అడగరు.''

ప్రేమ నవ్వింది ''చూసారా? అయితే ప్రపంచంలో ఎంత మంది కళోపాసకు లున్నారో! మిమ్మల్ని చూడగనే మరి కవి హరికృష్ణే జ్ఞాపకం వస్తారు. మామూలు మనుషుల్ని మామూలుగా గుర్తిస్తాం కాని, అసాధారణ వ్యక్తుల్ని అసాధారణంగానే చూస్తాం మరి. పోనీ ఇప్పుడు చెప్పండి, అడుగుతున్నాను. ఎలా ఉన్నారండీ హరికృష్ణగారూ!'' ప్రేమ స్వరంలో కొంటె తనం పూర్తిగా నిండి ఉంది.

హరికృష్ణ మూతి ముడుచుకున్నాడు;

''చూశారా! నేనంటే వేళాకోళంగా ఉంది మీకు?''

''లేదండీ బాబూ! మీరు అడగమన్న విధంగా అడిగినా కోపమేనా? నన్నెక్కటి చెప్తున్నారా! గొప్పగా గుర్తింప బడటం ఇష్టంలేక గులాబీ వెళ్ళి గడ్డి పువ్వుల్లో వాలినా గులాబీని గులాబీగానే గుర్తిస్తారు. మీరు సాధారణంగా ఉందామన్నా ఉండలేరు. మిమ్మల్ని 'కవి' అలా ఉండనివ్వరు కనక ఆ ప్రయత్నం మానెయ్యండి. ఏమిటి ఈ మధ్యంతా ఎక్కడా కనిపించటం లేదు? మీ ప్రోగ్రామ్సు ఏమీ లేవా? ఈ మధ్య?''

''లేదండీ! నే చెప్పలా ప్రోగ్రాం ఇవ్వను మొన్ననే వచ్చాను కలకత్తా నుండి. వచ్చిన దగ్గర నుండీ వాసుని కలుద్దామను కుంటున్నాను ఆ రోజు నాతో బలవంతంగా ప్రోగ్రాం ఇప్పించారు. అదృష్టం బాగుండ బట్టి రాళ్ళా చెప్పలా పడలేదు'' హరి కృష్ణ భయంగా అన్నాడు.

ఆ చల్లని సాయంత్రం వేళ హాయిగా సేద తీరుస్తున్నట్టుగా ఉన్న వాతావరణంలో హరికృష్ణతో ఒంటరిగా నడవటం ప్రేమకు ఎంతో ఎంతోషంగా సంతృప్తిగా అనిపించింది. ఆ సాయంత్రం సుదీర్ఘమై శాశ్వతమై ఎప్పటికీ జీవిత మంతా అలా నడుస్తూ ఉంటే బావుండనిపించింది. అంత అదృష్టం పడుతుందా? ఎప్పటికయినా?...

''ఇక సెలవు పుచ్చుకుంటానండీ! వస్తాను.'' హరికృష్ణ చేతులు జోడించి వినయంగా అన్నాడు నడుస్తున్న కాళ్ళు ఆగిపోయి.

ప్రేమ తెల్లబోయింది. ''అదేమిటండీ! అంత హఠాత్తుగా వెళ్ళిపోతా నంటు న్నారు?''

''ఎందుకండీ! మీరు నా మాటలైనా వినిపించుకోకుండా ఆలోచింవేస్తున్నారు. ఎంతీ వాలా విలువైనది. ఉత్తినే మాట్లాడి ఎందుకు వేస్ట్ చేసుకోవాలి? వెళ్ళొస్తా'' హరికృష్ణ కోపంగా అన్నాడు.

ప్రేమ ఊపిరి పీల్చుకుంది. ''భలే వారండీ! వింటున్నానండీ బాబూ మీ మాటలు. చెప్పండి. అంతలోకే కోపమయితే వెలాగ?''

''ఇప్పటికి మూడుసార్లడిగాను మీ ఇల్లెక్కడ? అని. జవాబు చెప్పేనా? పైపరచ్చా అంతగా మీ ఆలోచనల్ని దోచుకున్న ఆ అదృష్టవంతుడు?''

మెల్లిగా తల తిప్పి అతని కళ్ళల్లోకి చూసింది ప్రేమ. ''మీరే!''


సూటిగా ఉన్న ఆ సమాధానానికి అతను తడబడ్డాడు. అతను సమాధానం చెప్పేలోగా ప్రేమ ఓ ఇంటిలోకి దారి తీసింది. తాళం తీసి ''లోపలికి రండి'' అంది.

హరికృష్ణ మొహమాటంగా చూసాడు. ''ప్లీజ్ ఇవాళ్టికి వదిలేయండి. ఈసారెప్పు డైనా...''

''బాగుంది. ఇంటిదాకా వచ్చి మంచి ఇవాళ జారుకుని ఎప్పుడో వస్తారన్నమాట



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!




పూర్తి
జీవితానికి
అసాధారణమైన
బలం

జీవనానికి మరింత కుతూహలాన్ని చేకూర్చిపెడుతుంది. ఒకాసా మీ శరీరంలో బలం, శక్తి తిరిగి సమకూర్చటానికి ఇందు శక్తివంతమైన 8 రసాయనిక పదార్థాలు, 6 ఖనిజములు, 10 అత్యావశ్యకమైన విటమినులు, అశ్వగంధ, యోహింబైన్ వంటి మొక్కల సారములు ఇమిడి వున్నాయి. ఒకాసా తీసుకోండి. జీవితం ఆనందమయమౌతుంది.

ఒకాసా

అన్నిశాఖల అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.
ఒకాసావారి ఉచిత పుస్తకంకోసం వ్రాయండి:
OKASA CO PVT LTD
P O Box No 396 Bombay 400 001
017

# ప్రేమించు ముక్తికై

"రేపు లేదోయి... ఈరోజు నీదోయి..." అన్నది నా పాలసీ. రండి లోపలికి. మిమ్మల్ని కట్టిపడెయ్యను. త్వరలోనే పంపిస్తాను." ప్రేమ బలవంతం చేసింది.

ప్రేమ మాటల్లోని బలవంతం కన్నా దాని వెనుక వున్న ఆప్యాయతకు లొంగిపోయాడు హరికృష్ణ.

"అబ్బ! ఎంత బావుందండీ మీ రూం. చాలా నీట్‌గా పెట్టారు. నా రూం చూస్తే భూతాల గృహంలా చుట్టూ కాగితాలతో ఉంటుంది. ఎప్పుడెప్పుడు బయట పడదామా అనిపిస్తూ ఉంటుంది. మా ఇంట్లో దాన్ని సర్దే ఓపిక ఎవరికీ లేదు. నిజంగా మీ రూం స్వర్గంలా ఉందంటే నమ్మండి నా కళ్ళకి." అన్నాడు హరికృష్ణ మెచ్చుకుంటూ.

"బావుందండీ. ఆడదాన్ని కదా! ఆ మాత్రం జన్మ సార్థకత ఉండద్దా? ఒక్క క్షణం ఒంటరిగా కూర్చోండి. మంచి కాఫీ తీసుకొస్తాను" అంది ప్రేమ లోపలికెళ్తూ.

ప్రేమ కాఫీ తెచ్చేసరికి టేబుల్ మీద సగం వేస్తూ వదిలేసిన రాధాకృష్ణుల పెయింటింగ్ గమనిస్తున్నాడు హరికృష్ణ.

అడుగుల చప్పుడుకి వెనక్కి తిరిగి చూసాడు. "ఇంత అద్భుతంగా పెయింట్ చేస్తారని నాకు తెలీదే? చాలా బావుంది బొమ్మ. చాలా నేచురల్‌గా ఉంది" అన్నాడు.

ఒక చెట్టు నానుకుని కాలుమీద కాలు వేసుకుని కూర్చుని మురళి వాయిస్తున్న కృష్ణుడు! అతనికి చేరువగా రెండు చేతులూ కింద ఆనించి, ఆ వాయిద్యానికి పరవశమైనట్టుగా అరమోడ్పు కన్నులతో తాదాత్మ్యం చెందిన రాధ! రాధ కళ్ళల్లోని ఆరాధన చాలా సజీవంగా ఉంది.

ప్రేమ ఆ చిత్రాన్ని పరిశీలనగా చూస్తున్నదల్లా అంది. "నాకు రాధా మాధవులంటే చెప్పలేనంత ఇష్టం. నా పెయింటింగ్స్‌లో చాలా మటుకు వాళ్ళవే."

హరికృష్ణ అడిగాడు, "ఎందుకంత ఇష్టం రాధ అంటే? సత్యభామ ప్రేమ కంటే ఎక్కువా? కృష్ణుడు మరెవ్వరికీ దక్కరాదన్నంత ప్రేమ సత్యభామకి. రుక్మిణి భక్తి కంటే గొప్పదా రాధ ప్రేమ?"

"రాధ ప్రేమ నిస్వార్థమైనది. నిష్కల్మషమైనది. నిర్మలమైనది. సత్యభామ కన్నా, రుక్మిణికన్నా విలక్షణమైనది రాధ ఆరాధన. అది ప్రేమ కాదు. ఆరాధన. అంతే. అందులో అసూయకి తావులేదు. కృష్ణుడే తాను తానే కృష్ణుడు అన్నంత గొప్ప ఆరాధన. సత్యభామ, రుక్మిణీ కృష్ణుడిని పెళ్ళి చేసుకున్నారు. వాళ్ళు ప్రేమించినా ఆశ్చర్యం లేదు కాని రాధ ఆరాధనలోనే కృష్ణుడి సాన్నిహిత్యం పొందగలిగింది."

హరికృష్ణ ప్రేమవైపు తిరిగాడు. "నా అభిప్రాయం వింటారా? వీళ్ళంతా - అంటే రాధ, సత్యభామ, రుక్మిణి వీళ్ళంతా కృష్ణుడిని కళ్ళతో చూసి ప్రేమించారు. అతని రూపం అలాంటిది. కాని మీరాబాయి? ...ఆవిడ కొన్ని యుగాల తరువాత చరిత్రలు మారాకకూడా కృష్ణుడి రూపాన్ని ఊహించి ఆ ఊహామూర్తిని సజీవంగా నిలుపుకుని ఆరాధించింది. రాధకెంత ఆరాధన ఉందో, అంతకు మించి ప్రేమించింది మీరా! సృష్టిలో ఉన్న 'పురుషుడు' ఒక్క కృష్ణుడే అన్నంత ఉన్నతమైన ఆరాధన! అందుకే నాకు రాధ కంటే మీరాబాయిఅంటే ఎక్కువ ఇష్టం."

అతను చేసిన విమర్శ ప్రేమకు ఆశ్చర్యం కలిగించింది. మౌనంగా ఊరుకుంది.

మళ్ళీ హరికృష్ణే అన్నాడు, "మీరు మీరా భజన్లన్నీ వినే ఉంటారు. అందులో ఎంత ఆరాధన! గుండెల్ని స్పృశించినట్టుగా, మనస్సుని తాకినట్టుగా ఉండే ఆ భావం, ఆ భక్తి తత్పరత మనకి ఏ పాటల్లోనూ కనిపించదు. ఆ రాధన సమున్నతమైనది. నాకు అప్పుడప్పుడూ అనిపిస్తూ ఉంటుంది కదా! ప్రతి భాషలోనూ కూడా ఆ భజన్లన్నీ వస్తే, ఎంత బావుంటుంది! అందుకు ప్రసిద్ధి చెందిన ఈ కవులంతా ఎందుకు ప్రయత్నించరా అనిపిస్తుంది. మన భాషలోని తీయదనం, తెలుగుభాషలోని సోయగం అద్భుతమైనవి. ఇంత అమృతం కురిసే మనభాషలో మీరా భజన్లు ఇంకెంత మధురంగా ఉంటాయో కదా! అని ఊహిస్తూ ఉంటాను." అతని మాటల్లోని బాధకు మీరాపట్ల అతనికున్న సద్భావానికి ప్రేమ చలించింది.

ప్రేమ అంది, "మీరు కవులు కదా! ఆ

## లక్ష్మీదేవి భార్గవి ఎలా అయింది? — ధర్మ పథం — బులుసు వేంకటరమణయ్య

లక్ష్మీదేవికి 'భార్గవి' అని పేరు కూడా ఉన్నది. భార్గవి అంటే భృగు పుత్రిక. ఆమె భృగు పుత్రిక అగుటకు ఒక ఇతిహాసం తెలుపుతూ ఉన్నది.

త్రిమూర్తులలో ఎవరు గొప్ప? అని ఋషులకు ఒక సందేహం కలిగింది. ఎవరు గొప్ప శాంతమూర్తియో అతడే అధికుడని ఒక సిద్ధాంతానికి వచ్చి, త్రిమూర్తులను పరీక్షించి నిర్ణయించడానికి భృగుమహర్షిని పంపారు.

మహర్షి సత్యలోకానికి పోయి బ్రహ్మను చూచి, ఆయనకు కోపం తెప్పించడానికి "స్వామీ! నీవు సృష్టికర్తవు. నీవు సృష్టిచేసిన - సరస్వతీదేవి నీ పుత్రిక. ఆమెను నీవు వివాహమాడడం ధర్మమేనా?" అని అన్నాడు. బ్రహ్మదేవునికి విపరీతంగా కోపం వచ్చింది. అగ్నిజ్వాలలు ప్రసరించే ఆ చూపులను సహించలేక భృగువు పరుగెత్తి పారిపోయి, తర్వాత కైలాసానికి వచ్చాడు. అక్కడ మహేశ్వరుణ్ణి చూచి "దేవా! నీవు డబ్బులింగడివి. ఎవరు పొగడినా లొంగిపోతావు. అందరికీ లొంగిపోయిన నీవు పార్వతీదేవికి లొంగిపోయి అర్ధనారీశ్వరుడవు కావడం బాగానే ఉన్నది" అని వ్యంగ్యంగా ఆక్షేపిస్తూ అన్నాడు. శివుడు దీనిని గ్రహించాడు. భృగువుపై కోపించి మూడవ కన్ను తెరవడానికి సంసిద్ధుడయ్యాడు. భృగువు రెప్పపాటు కాలమయినా అక్కడ ఉండక పలాయనం చిత్తగించాడు.

తర్వాత మహర్షి వైకుంఠం చేరుకున్నాడు. ఈయన వెళ్ళేసరికి మహావిష్ణువు యోగనిద్రలో ఉన్నాడు. "ఏమయ్యా! జనార్దన దేవా! జనుల నందర్నీ రక్షిస్తూ, జాగరూకుడవై ఉండవలసిన నీవు నిద్రపోతే ఎలాగ?" అని అంటూ ఆయన వక్షాన్ని కాలితో తన్నాడు. విష్ణువు మేలుకొని తన తప్పు క్షమించాలంటూ అతనికాళ్ళు పిసికాడు. దేవుని శాంత స్వభావానికి మెచ్చుకొని, ఆయననే గొప్పవాడని ఆముని నిర్ణయించి, మునులందర్నీ ఒప్పించాడు. పరీక్ష కోసం ఇలా చెయ్యవలసి వచ్చిందనీ, క్షమించాలనీ త్రిమూర్తులనూ ప్రార్థించాడు.

లక్ష్మీదేవి విష్ణువు వక్షంపై ఉండడం వల్ల మహాముని కాలిదెబ్బ ఆమెకు తగిలింది. అది మహాపరాధం. మహాపాపం! భృగువు ఆమె కాళ్ళపైపడి "అమ్మా! నిన్ను తన్నిన పాపాన్ని పోగొట్టుకోడానికి, తిరిగి నీవు నన్ను తన్నాలి. "నేను తన్నను" అంటావేమో! నీవు నాకు పుత్రికవై పుడితే నీ పసితనంలో నీచేత ఒకటి కాదు— నిన్నో తన్నులు తినగలను. ఇలా అనుగ్రహించు" అని ప్రార్థించాడు. లక్ష్మీదేవి చిరునవ్వు నవ్వుతూ దానికి సమ్మతించింది.

భృగుమహర్షికి పుత్రికగా పుట్టడంవల్లనే లోకజనని అయిన లక్ష్మీదేవికి "భార్గవి" అనే పేరు వచ్చింది.

---

పని మీరే ఎందుకు చేయకూడదు?"

"నేనేం కవినండీ బాబూ! అంత ధైర్యంగా నేను కవిని అని చెప్పగల సమర్థత నాకులేదు. నాకు రాయాలన్న ఉత్సాహం అయితే ఉంది కాని భాషలో పెద్దగా ప్రవేశం లేదు. కొన్ని కొన్ని పదాలకయితే సరియైన అర్థాలు కూడా నాకు తెలీదు. అందుకే నేను పెద్ద పెద్ద వాళ్ళ దగ్గర నోరు మెదపను. అయినా నేను మీరాబాయిని దృష్టిలో పెట్టుకుని ఓ పాట రాసాను. అఫ్‌కోర్స్, మీరా భజన్ స్థాయికి చేరుకోదనుకోండి. అయినా ఉత్సాహం కొద్దీ రాసాను. వింటారా?..." అన్నాడు హరికృష్ణ గొంతు సవరించుకుంటూ.

అతను పాడుతున్నాడు కళ్ళు మూసుకుని!

నిన్నే పిలిచేను నే నిన్నే పిలిచేను.

నిన్నె నిన్నె పలిచేను... నిన్నే పిలిచేను.

"గేయం అసంపూర్తిగా ఉందనుకుంటాను" ప్రేమ అడిగింది అంతా విన్నాక.

"అవుననుకోండి. మధ్య మధ్యలో కూడా ఇంకా రాయాలి. ఇది నా ప్రయత్నం మాత్రమే. అసలు ఎలా ఉందంటారు?"

"వింటానికి బాగానే ఉందనుకోండి. కానీ ... ఏమిటో హిందీలో ఉన్నంత ఎఫెక్టివ్‌గా...ఒరిజనల్‌గా లేదండీ" ప్రేమ నసుగుతూ అంది.

"నేను ముందే చెప్పాను కదండీ! నాకు ముఖ్యంగా భాషలో కమాండ్ లేదు. అందుకే నేను బాధ పడుతూ ఉంటాను మన పెద్ద పెద్ద కవులు ఆ ప్రయత్నం చేస్తే బావుండని..."

"సాధనమున పనులు సమకూరు ధరలోన...అన్నారు కదండీ. ప్రయత్నించి చూడండి. ఎవరో చేయలేదని బాధ పడే కన్నా... ఆ స్థాయికి ఎదగడానికి మీరే ప్రయత్నించండి." ప్రేమ ఉత్సాహంగా అంది. ప్రోత్సహించే ధోరణిలో.

ఒకసారి ప్రేమ వంక చూసి మౌనంగా ఊరుకున్నాడు హరికృష్ణ.

"మీ పాటలకు మ్యూజిక్ కూడా మీరే కూరుస్తారనుకుంటాను. మీకు సంగీతంలో ప్రవేశం ఉందా?" కుతూహలంగా అడిగిందది ప్రేమ.

"లేదండీ. సంగీతంలో ఓ-న-మాలు కూడా నాకు తెలీవు. మా పెద్దన్నయ్య మంచి సంగీత విద్వాంసుడు. నాకు పాటలు రాయటంలో గల ఆసక్తి గమనించి చిన్నప్పుడు నన్ను కూర్చోబెట్టి కొన్ని ముఖ్యమయిన రాగాల పేర్లు— ఆ రాగాల్లో వచ్చే స్వరాలు మొదలయినవి చెప్పాడు. ఆ జ్ఞానాన్ని మించి నాకు ఏమీ తెలీదు. నా పాటకు సాధారణంగా వాడే మ్యూజిక్ సబ్జెక్ట్ చేస్తాడు."

"మీరు జనరల్‌గా ఏ సబ్జెక్ట్ మీద రాస్తారు?"

"ఏమిటండోయ్! పత్రికా విలేఖరి లాగా అడుగుతున్నారు ప్రశ్నలు. నా పాటకు ఓ సబ్జెక్ట్ అంటూ రిస్ట్రిక్షన్ లేదండీ. ఏదయినా సరే! రాసే టైముకి ఏ భావం మనస్సులో కదలితే అది. విరహగీతాలూ ప్రేమగీతాలూ... ఎక్కువగా జానపద గీతాలంటే నా కిష్టం."

"మీకు అభ్యంతరం లేకపోతే మీరు రాసిన పాటలు నాకివ్వగలరా?"

(ఇంకాఉంది)



### పెద్దకథ రెండవ భాగం

హరికృష్ణ ఇబ్బందిగా బుర్ర గోక్కున్నాడు "చంపేశారు! నా పాటలు ఏవీ కూడా రికార్డెడ్‌గా అంటే రాసి లేవు. కంపోజ్ చేస్తున్నప్పుడు ఎదురుగుండా ఏం కనబడితే... అంటే ఏ సిగరెట్ పెట్టె ఏ కాయితం మీద పడితే ఆ కాయితంమీద రాసేస్తాను. అది పూర్తవగానే దానిమీద శ్రద్ధ పోతుంది. అలాగే ఎన్నోకాయితాలు పోయాయి. ఒక్కోసారి శ్రద్ధ ఎక్కువైతే ఆ కాయితాలు ఎక్కడ తుడిచేస్తారోనని నా రూం తుడవనివ్వను కూడా. ఒక సారి అలాగే రూం నిండా చెత్త పేరుకుపోతే మా అమ్మగారు ఒళ్ళు మండి శుభ్రంగా దులిపించేశారు."

"అయితే పొద్దున్నే మీ రూమ్ తుడిచే [illegible] నచ్చితే బోలెడు సాహిత్యం స్వంతం చేసుకోవచ్చన్నమాట" హాస్యంగా అంది ప్రేమ.

"అదేం లేదండోయ్. నాగది అసలు రోజూ తుడవనివ్వనుగా నేను. ఎవర్నీ అసలు కాలు పెట్టనీయను. అందుకే అది ఎప్పుడూ భూతాల గదిలా ఉంటుంది."

హరికృష్ణ హఠాత్తుగా లేచాడు. "చూశారా! కొంచెం సేపన్నారు. గంటన్నరపైగా కూర్చుండిపోయాను" అన్నాడు వెళ్లటానికి ఉద్యుక్తుడవుతూ.

ప్రేమకు అసంతృప్తిగా అనిపించింది. "రమ్మనగానే లోపలికి వచ్చినందుకు చాలా థాంక్స్. మీకెప్పుడు రావాలనిపిస్తే అప్పుడు రావచ్చు. మా ఇంటి తలుపులు మీ కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి."

హరికృష్ణ సూటిగా చూశాడు; "ఓ విషయం చెప్పమన్నారా? నేను ఎవరింటికి సాధారణంగా వెళ్ళను. అలాంటిది మొదటి సారిగా మీ ఇంటికి వచ్చి ఇంతసేపు నాకు తెలీకుండానే కూర్చుండిపోయాను. ఇంత చనువుగా, ఇంత దగ్గరగా ఎవరితోనూ మాట్లాడిన గుర్తు లేదు. అసలు నిలకడలేని నన్ను ఇంతసేపు కూర్చోబెట్టగలిగారంటే మరి అది మీ గొప్పతనమై ఉండాలి. నాకు వీలైనప్పుడల్లా తప్పకుండా వస్తాను. మరి ఇంక సెలవిప్పిస్తే..."

హరికృష్ణ వెళ్ళిపోయాడు.

ఎవరు ఎందుకు ఎప్పుడు పరిచయం అవుతారో, ఆ పరిచయ ప్రభావం జీవితం మీద ఎలాంటిదో ఒక్క కాలానికే తెలుసు.

హరికృష్ణ పరిచయం ప్రేమ జీవితంలో ఎంతో పెద్ద మార్పు తీసుకువచ్చిందనే చెప్పాలి. హరికృష్ణను చూడకముందు ఆమె మాటల పట్ల అంకురించిన అభిమానం, అతన్ని చూశాక ఒక్కసారి పెరిగి ఎన్నెన్నో మొలకెత్తి రెమ్మలువేసి పూలు పూయసాగింది. ఆ దీనితో ప్రేమ హృదయం మొగ్గగా ఉన్నపుడు సుఖాన్ని, పువ్వుగా వికసించాక స్వర్గాన్ని చవి చూపిస్తుంది. ప్రేమ అనే ఆ భావం మనసులోకి రానంతవరకూ పర్వాలేదు. కాని అది ప్రవేశించాక ఆపటం ఎవరి తరం?

## బి సాయిప్రభ

# ప్రేమించు ముక్తికై...

తనకు తెలీకుండానే హరికృష్ణ రాక కోసం ఎదురు చూడటం ప్రేమ దినచర్యలో ఒక భాగం అయింది. ఆ దారిన వెంట వెళ్ళటం సంభవిస్తే హరికృష్ణ కూడా ప్రేమ ఇంటికొచ్చి వెళ్ళటం అలవాటు చేసుకున్నాడు. సాయంత్రం 5-30 అయినా కాలేజిలోనుండి ఏవో ప్రయోగాలు చేస్తూనో, లైబ్రరీలో చదువుతూనో ఉండిపోయే ప్రేమ ఇప్పుడు క్లాస్ అయిపోగానే హరికృష్ణ వస్తాడేమోనన్న ఆరాటంతో ఎక్కడా ఆగకుండా హడావిడిగా ఇంటికి పరిగెత్తుకుని వచ్చేస్తోంది.

ప్రేమలోని ఈ మార్పుకి సుధారాణి సహాయం చేస్తోంది "నన్ను పూర్తిగా మర్చిపోయావు ప్రేమా! యుగాడ వా

ఫ్రెండ్స్. లిపిహవ్, త్వరలో గుడ్‌న్యూస్ చెప్పొచ్చనుకుంటాను."

ప్రేమ నవ్వి ఊరుకుంది.

జెట్ వేగంతో పరుగెడుతున్న ప్రేమ జీవితంతో పందెం వేసుకుని కాలం కూడా పరుగెత్తుతోంది. పాత క్యాలెండర్లు మార్చి కొత్త క్యాలెండర్లు తగిలించారు. కాలంతో పాటు ప్రేమ, హరికృష్ణల స్నేహం కూడా బాగా అల్లుకుపోయింది. పేరు పెట్టి సంబోధించేవరకు వచ్చింది వాళ్ళ ఆత్మీయత ప్రతిరోజూ కొన్నిగంటలు కూర్చుని కబుర్లు చెప్పుకోకపోతే పిచ్చెక్కినట్లుంది ప్రేమకు. ఒక్క రోజు ప్రేమ కనబడకపోతే ఏదో కోల్పోయినట్లనిపిస్తుంది హరికృష్ణకి.

అతను గాయకుడు, ఆమె శ్రోత. ఆమె చిత్రకారిణి అతను విమర్శకుడు, ఆమె రచయిత్రి, అతను పాఠకుడు!

పోయిన సంవత్సరం కాలేజ్ డే సెలబ్రేషన్స్‌కి ప్రేమ వేయించిన డ్రామాలు, డాన్సులు చాలా పేరు తెచ్చుకున్నాయి. అందుకని ప్రిన్సిపాల్ ఈ సంవత్సరంకూడా ఆ బాధ్యత ప్రేమ మీద పడేసింది. ఆ హడావిడిలో తిరుగుతున్న ప్రేమకు హరికృష్ణని రోజూ కలవటానికి వీలుపడటం లేదు

"మా కాలేజ్ డే సెలబ్రేషన్స్‌కి తప్పకుండా రావాలి హరీ! అందులో నీకు నచ్చే ఐటమ్స్ ఒకటుంది" రెండు రోజుల తర్వాత కలుసుకున్న హరితో అంది ప్రేమ.

ఇద్దరూ విశ్రాంతిగా పార్కులో ఉన్న గడ్డిమీద కూర్చున్నారు.

"ఏమిటబ్బా అది? కొంపదీసి నా పడవ పాట వేయిస్తున్నావేమిటి?"

ప్రేమ అవునన్నట్లు తల ఊపింది.

# ప్రేమించు ముక్తికై

"ఏమిటీ! నా పర్మిషన్ తీసుకోకుండానే? కోర్టులో దావా వడేస్తాను." హరి బెదిరింపుగా చూసాడు.

"అప్పుడు నువ్వే నా లాయర్‌వి." ప్రేమ నవ్వింది. "సారోయ్! నాక్కూడా నీదగ్గర పర్మిషన్ కావాలిట. చెపుతున్నాడు" ప్రేమ దబాయించింది.


స్నేహపూర్వకంగా ప్రేమ చేతిని తన చేతిలోకి తీసుకుని నొక్కాడు హరి; "ఆ హక్కు నీకు ఎప్పుడో వచ్చింది ప్రేమా!"

హరి అలా దగ్గరగా మాట్లాడినప్పుడల్లా ప్రేమ హృదయం రెక్కలు కట్టుకుని గాలిలోకి ఎగిరిపోతుంది అలా జీవితాంతం ఆ చేతిలో అలా ఉండిపోతే?... ఎంత బావుంటుంది?

"ఒక్కోసారి నా కనిపిస్తుంది ప్రేమా! నువ్వంటే నా కెందు కింత ఇష్టమా అని"

"బావుంది నీ ప్రశ్న పుష్పాలకు సువాసన ఎందుకు వస్తుంది? చందుడు వెన్నెల ఎందుకు కురిపిస్తాడు. ఈ గాలి ఎందుకు వీస్తోంది?... ఈ ఏరు ఎందుకు పారుతోంది?... వీటన్నింటికీ సమాధానాలు దొరికితే నువ్వు నన్నెందుకు అభిమానిస్తున్నావో అర్ధమవుతుంది."

"ఒక్కటిమాత్రం నిజం ప్రేమా! నీ పరిచయం అయ్యాక నేను ఒంటరితనం పూర్తిగా మర్చిపోయాను. ఇదివరకు టైం పాస్ చేయటం చాలా కష్టంగా ఉండేది.




ఇపుడు దాన్ని గురించి ఆలోచించే తీరికే లేదు"

ప్రేమ నవ్వుతూ ఆ మాటలు వింటూ ఉంటుంది.

ప్రేమ కాలేజ్ డే సెలబ్రేషన్స్ చూసి తన పాట అంత బాగా డాన్స్ వేయించినందుకు హరి మెచ్చుకున్నాడు. "అంత బాగా పాడతావని నాకు తెలీదు సుమా! నాకేం?.. ఇవాళ్టి నుండి రోజూ నాకు పాట పాడి వినిపించాలి" అన్నాడు.

ప్రేమ మనస్సు ఒక్కసారి స్పందించింది. ఆ భాగ్యం కోసమే నేను కలలు కంటోంది. ఆ రోజు కోసమే నేను నిరీక్షిస్తోంది. ప్రేమ బరువుగా అనుకుంది. రోజులు శరవేగంతో గడుస్తున్నాయి

ఆ రోజు శ్రావణ పౌర్ణమి రాఖీపండుగ. ప్రతి సోదరికీ ముఖ్యమయిన రోజు. ప్రేమకు ఆ రోజంటే చాలా ఇష్టం. ఏ భావకూ, ఏ భావానికీ అందని పవిత్రమైన అనుబంధం అది. ఎవరూ వర్ణించలేని అపురూపమైన గాంధవ్యం అది. ఎన్ని సంపదలిచ్చినా కొనలేనిది సోదర వాత్సల్యం.

ప్రతి సంవత్సరం రాఖీలు పట్టుకుని తెల్లవారేసరికి యూనివర్సిటీకి వెళ్ళి చక్రవర్తికి, వాసుకి కట్టటం అలవాటు ప్రేమకు. ఆ రోజంతా ప్రేమతోనే ఉంటాడు చక్రవర్తి. ఆ రోజు క్లాస్ టెస్ట్ పేపర్లు బకాయి ఉండిపోయాయి. తిరిగి తిరిగి సాయంత్రం దిద్దటం కష్టం. రేపు ఇచ్చెయ్యాలి తప్పకుండా! ఒక గంటలో అయిపోతాయి ఎంత సేపు!

గంటలో గబగబా పేపర్లు దిద్దేసి రాఖీలు పట్టుకుని జోళ్ళు వేసుకుని బయటికి వచ్చింది ప్రేమ. హరికృష్ణ మెట్లు ఎక్కుతున్నాడు.

"ఏమిటోయ్! ఉరుముని పిడుగులా ఈ వేళప్పుడు వచ్చావు?"

"ముందు లోపలికి పద! ఎక్కడికి బయలు దేరావు ఇంత పొద్దున్నే?" తిరిగి అదే ప్రశ్న వేసాడు హరి.

ప్రేమ లోపలికి నడిచింది. "ఇవాళ రాఖీ కదా! అన్నయ్యకు రాఖీ కట్టటానికి బయలుదేరాను ఆనవాయితీ తప్పించి ఇప్పటికే గంట లేటయ్యాను ఇంతలో తమరు వేంచేసారు మరి కొంచెం ఆలస్యం కావటానికి."

... హరి కుర్చీలో కూర్చుని వెనక్కి చేర

బడ్డాడు. ప్రేమ కూడా హరికి ఎదురుగుండా కూర్చుంది, హరి చెప్పబోయే మాటలకి సిద్ధంగా ఎదురు చూస్తూ.

"ప్రేమా!" హరి ఏదో చెప్పబోయి ఆగిపోయాడు.

"ఏమిటి హరీ! ఎందుకు సందేహం? చెప్పు"

హరి తడబడ్డాడు. "ప్రేమా! నేను... నేను.. నిన్ను ఒకటి అడగటానికి వచ్చాను."

అతను అడగబోయేది తల్చుకునేసరికి ప్రేమ మనస్సు వశం తప్పింది శరీరమంతా మత్తు పాకినట్లుగా అయింది. రెక్కలు చాచుకుని గాలిలో ఎగురుతున్నట్లుగా అను భూతి చెందింది.

"చెప్పు! హరీ!" మృదువుగా అంది ప్రేమ. హరి రుమాలుతో ముఖం తుడుచుకున్నాడు.

"ప్రేమా! నీకు తెలుసుకదా... నేను మొదటి నుండీ కూడా ఒంటరిగా పెరిగాను. నాకు అభిమానం, ప్రేమ అంటే ఏమిటో తెలీదు. ఏ అన్నదమ్ముల్ని చూసినా, అభిమానంగా తిరుగుతున్న ఏ అన్నా చెల్లెళ్ళని చూసినా నాకు అసూయగా ఉండేది. మా స్నేహితులందరికీ కూడా చెల్లెళ్ళున్నారు. నాకు మిత్ర బృందం కావల్సినంత మంది ఉన్నారు. కానీ నాకు స్నేహితుల దగ్గర నుండి లభించే ప్రేమ కూడా అసాధారణంగా ఉండేది. నేనేదో గొప్పవాడి నన్నట్లు... నేనెక్కడో అందరిమీద ఉన్నట్లు మాట్లాడే వారు అందరూ. సహజమైన వాత్సల్యం ఎవరి దగ్గర దొరుకుతుందా అని నేను మధన పడేవాణ్ణి.

ప్రేమా! ఆ రోజు గుర్తుందా? క్లబ్‌లో మనం మొదటిసారిగా కలుసుకున్నపుడు నిన్ను చూడగానే నాకు నువ్వంటే తెలీని అభిమానం కలిగింది. నీతో ఎలాగయినా పరిచయం పెంచుకోవాలనిపించింది. నాకు తగని మొహమాటం. అదృష్టవశాత్తు నువ్వే మన స్నేహాన్ని కలిపావు. ప్రేమా! నువ్వే ని అంతట నాకు దగ్గర కాకపోతే నేను ఇప్పటికీ స్నేహం పొందలేక పోయేవాడి నేమో! ప్రేమా! నిన్ను చూసిన ప్రతిక్షణం నాకేమనిపిస్తోందో తెలుసా! నీలాంటిచెల్లెలు నాకుంటే ఎంత బావుంటుందని..." హరి మాటలు కుతూహలంగా వినటం మొదలు పెట్టిన ప్రేమ చివరి మాటలు వినగానే నెత్తిన పిడుగు పడ్డట్లయింది నిర్ఘాంతపడి హరి మొహంలోకి చూసింది. హరికి నామీదున్నది ఇలాంటి అభిమానమా? భగవాన్...

హరి ప్రేమ మొహంలో వచ్చిన మార్పు గమనించే స్థితిలో లేడు తన ధోరణిలో తను చెప్పుకు పోతూనే ఉన్నాడు "... ... నిజంగా దేవుడు దయామయుడు ప్రేమా! మా స్నేహితులందరూ వాళ్ళ చెల్లెళ్ళ గురించి ఎంతో గొప్పగా చెపుతూంటే నాకు ఉక్రోషం వచ్చేది నాకు కూడా ఎవరైనా తోబుట్టువుంటే ఎంత బావుండేది అని వాపోయేవాడిని ప్రేమా! రోజూ నేను చేసిన ఆ ప్రార్థనే నీ రూపం దాల్చింది. కొంచెం ఆలస్యంగానైనా దేవుడు నాకు నీలాంటి చెల్లిని ప్రసాదించాడు. ప్రేమా! నా దగ్గర నీకు చనువుంది కదూ! నా మీద నీకు అభిమానం ఉంది కదూ! నీకు రాఖీ కట్టనా ప్రేమా! రాఖీ కూడా నేనే తెచ్చుకున్నాను..." వేడికోలుగా అంటూ కుడిచేయి ముందుకు చాచి పట్టుకున్న హరి ప్రేమను అప్పుడు చూసాడు పరిశీలనగా. ప్రేమ సుదరు చేత్తో పట్టుకుని ముందుకు ఒరిగిపోతోంది. హరి గభాల్న ముందుకు వంగి ప్రేమను పట్టుకున్నాడు.

"అరెరె! ఏమిటయింది? ప్రేమా... ప్రేమా...!" తన చేతుల్లో స్పృహతప్పి పోయిన ప్రేమని తట్టి పిలిచాడు.

గంట తరవాత ఒక ప్రైవేట్ నర్సింగ్ హోంలో కళ్ళు తెరిచింది ప్రేమ

"ప్రేమా!" హరి ఆదుర్దాగా పిలిచాడు. ఒళ్ళో నీళ్ళు తిరుగుతూండగా ఆ పిలుపు వచ్చినవైపు శూన్యంగా చూసింది ప్రేమ.

"ఏమయింది ప్రేమా? ఎలా ఉంది?"

ప్రేమ పెదవులు వణికాయి.

"పడుకో! పడుకో! చాలా నీర్సంగా ఉన్నావు. నేను వెళ్ళి కాఫీ తెస్తాను." హరి వెళ్ళిపోయాడు.

ప్రేమ మనస్సులో సముద్రపు హోరు మొదలయింది. అగ్నిపర్వతాలు పగులుతున్నట్లుగా ఉంది. ఆ బాధ భరించలేనట్లుగా కణతలు రాసుకోసాగింది ప్రేమ. ఇంతకాలంగా హరికి తన మీదున్నది సోదర ప్రేమా? తనకి అర్థం కాలేదెందుకు? తనూహించుకున్నది ఏమిటి? జరుగుతున్నది ఏమిటి? ఎన్ని కలలు కంది? హరితో కలిసి


## మోటారు సైకిల్

బొంబాయి నుండి మధ్య ప్రాచ్యా యూరోపాలగుండా లండన్‌కి మోటార్ సైకిల్‌పై ఐదుగురు సాహసగాళ్ళు వెళ్ళి రావటానికి నిర్ణయించారు. రానూ పోనూ దూరం 24,000 కి. మీ. సుమారు 3 నెలల్లో పూర్తవుతుంది. బొంబాయిలోని ఒక ఇన్‌కమ్ టాక్సు ఆఫీసరు శ్రీ రామేశ్వరభట్ [55], బొంబాయిలో ఒక కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న శ్రీ శ్రీకాంత్ దేశ్‌పాండే [27], బొంబాయిలోని ఒక వ్యాపారస్తుడు శ్రీ వీరేంద్ర [26] సి ఎ విద్యార్థి శ్రీ అనిల్ యెల్గాంకర్ మోటార్ సైకిల్ ప్రయాణంపై కోరికవున్న జతగాడు కావాలని ఒక పేపరులో ఉత్తరాల శీర్షికలో పడినది చూసి, ఆ ఉత్తరం


## ప్రేమించు

ఎన్ని స్వర్గాలు నిర్మించుకుంది? అంతా క్షణంలో తల్లక్రిందులయింది. హరికి తన మీద అభిమానం ఉంది. కాని అది తనూహించిన రూపంలో కాదు.

ప్రేమ గుండెల్లోని బాధ అంతా కన్నీళ్ళుగా జారిపోసాగింది.

"ప్రేమా!" చక్రవర్తి గొంతు విని చటుక్కున కళ్ళు తెరిచింది ప్రేమ.

"ఏమిటమ్మా ఇది? ఏమయింది?" ప్రేమ పక్కలో కూర్చుని ప్రేమ చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

చక్రవర్తిని చూడగానే ప్రేమ బాధ రెట్టింపయింది. చక్రవర్తి చేతిలో మొహం దాచుకుని ఒక్కసారిగా బావురుమంది.

ఎప్పుడూ నవ్వుతూ గంభీరంగా ఉండే ప్రేమ ఏడవటం చూసి చక్రవర్తి కంగారు పడ్డాడు.

"ఏంటయిందమ్మా! అమ్మకు టెలి-గ్రామ్ ఇవ్వనా?"

వద్దని తల తిప్పింది ప్రేమ. ఎంత బతిమాలినా ప్రేమ నోటినుండి ఒక్క మాట కూడా రాలేదు

చక్రవర్తి మౌనంగా ఉండి పోయాడు. ఇంతలో హరికృష్ణ ఓ చేతిలో ఫ్లాస్క్, ఓ

## విహా ద ళం డస్కి

రాసిన వ్యక్తిని పేరు కలిసి ఈ సాహస యాత్ర జూన్ మూడవ వారంలో మొదలు పెట్టారు. ఈ ప్రయాణానికి 15 రోజుల ముందు వరకు ఒకరికి ఒకరు తెలియదు. ఇందులో ఒకతనికి మోటార్ సైకిల్ నడపటం కూడా 10 రోజులు ముందు వరకు రాదు. కాని ఈ పదిరోజులలో 500 కి. మీ. చొప్పున రెండు ప్రయాణాలు చేశాడు. ఈ సాహస యాత్రవల్ల అక్కడి ప్రజలు, వారి సంస్కృతి, అతిథి సత్కార పద్ధతులు, దైనందిన జీవిత విధానాలు తెలుసుకోనవచ్చునని, ఉద్యోగాలు చేసుకొనేవారు ఇటువంటి యాత్రలవల్ల తక్కువ ఖర్చుతో కొత్త దేశాలను చూడవచ్చునని వీరిలో ఒక సభ్యుడు చెప్పారు. [—వి.ఆర్.భట్]

## ముక్తికై

చేతిలో పళ్ళబుట్ట పట్టుకుని లోపలికి వచ్చాడు.

చక్రవర్తిని చూసి నవ్వాడు. "హలో! మీకెలా తెలిసింది? ఎలా వచ్చారు.?" చక్రవర్తి హరికి తెలుసు.

"ఇవాళ రాఖీ కదా! ఎప్పుడైనా పొద్దున్నే వచ్చేస్తుంది ప్రేమ. ఎందుకు రాలేదు చెప్మా అని రూంకి వెళ్ళాను. అక్కడ ఇంటి వాళ్ళు జరిగింది చెప్పారు."

హరి నిష్టూరంగా అన్నాడు. "ఎంత సేపూ ఇతరుల మీదే దృష్టి తప్ప తన ఆరోగ్యం సంగతి పట్టించుకోదండి. ఎంతసేపూ కాలేజీ... కాలేజీ... ఇంకెవరూ ప్రపంచంలో ఉద్యోగం చెయ్యనట్టుగా..."

చక్రవర్తి మాట్లాడలేదు. ఆ మూర్ఛకి కారణం శారీరక బలహీనతకాదు. ఆ కారణం ఏమిటో ప్రేమ చెపితేతప్ప గత్యంతరం లేదు.

హరి ఏవో కబుర్లు చెపుతూ కూర్చున్నాడు. చక్రవర్తి, ప్రేమ శ్రోతలుగా మిగిలి పోయారు.

చక్రవర్తి అన్నాడు, "మీరు చాలా సేపటి నుండీ ఇక్కడే ఉండి పోయారులా ఉంది. మీరు కావాలంటే ఇంటికి వెళ్ళి భోంచేసి రండి. యు టేక్ రెస్ట్ ఫర్ సమ్ టైం."

హరి ఒక్కక్షణం ప్రేమ వైపు చూసి లేచాడు. "ఆల్ రైట్ భోజనం చేసి నీకు కారియర్ తెస్తాను. అనవసరంగా మాట్లాడి హైరాన పడకు. తెలిసిందా? మీరున్నారు కదా! కాపలా కాయండి. ఈ పిల్లని అసలు నమ్మకూడదు. క్షణంలో టోకరా ఇచ్చేస్తుంది."

ఎందుకో జేబులు తడుముకుంటున్న హరికి చేతికి రాఖీ తగిలింది. అప్పుడే గుర్తు వచ్చినట్టుగా దానిని బయటికి తీసి పట్టుకున్నాడు.

"ప్రేమా! రాఖీ కట్టవా? మళ్లీ మర్చిపోతాను. నేను నా జీవితంలో ఇంత వరకూ ఎవరినీ ఏమీ కోరలేదు. నా మొదటి కోరిక విఫలం కాదనే నా నమ్మకం."

హరి కళ్లలోని ప్రాధేయత గమనించి ప్రేమ మనస్సు విలవిల లాడింది. ఏదో చెప్పబోయి చెప్పలేనట్టు ఆగిపోయింది. ఒక్కసారి హరి వైపు చూసింది. హరికళ్ళు నిర్మలంగా, నమ్మకంగా చూస్తున్నాయి. హరి స్థిరంగా పట్టుకున్నాడు రాఖీ కట్టమన్నట్టు. ప్రేమకు ఏంచెయ్యాలో తోచలేదు. రాఖీ కడితే తన ప్రేమకు శాశ్వతంగా మూత పడినట్టే. కానీ నిన్ను ప్రేమిస్తున్నాను హరీ! నీతో జీవితం పంచుకొనే అవకాశం నాకియ్యి అని ఎలా చెప్పాలో అర్థం కాలేదు. ఒకవేళ తను సాహసించి చెప్పగలిగినా హరి దానికి అంగీకరించడన్నది స్పష్టంగా తెలుస్తోంది. తను చెప్పినందువల్ల నష్టం ఏమిటంటే తనకు వెయ్యిమైళ్ళ దూరంలో ఉండటానికి ఏమీ సందేహంలేదు. అపుడు కళ్ళతో చూసే అదృష్టం కూడా ఉండదు. ఏది ఏమయినా హరిని చూడకుండా తను బతకగలగటం అన్నది అసాధ్యం. అది తెలిసిపోతోంది. హరి కోరిక కాదనే శక్తి లేనప్పుడు, తన కోరిక తీరనప్పుడు అతని కోరికయినా తీర్చటం మంచిది. ఒకరైనా సంతృప్తి పడితే అదే పదివేలు.

ప్రేమ దృఢంగా నిర్ణయించుకుంది. ప్రేమ రాఖీ కట్టబోతూంటే హరికళ్లల్లో కోటి జ్యోతుల కాంతి వెల్లి విరిసింది. ఓడిపోవటం ఖాయం అని నిర్ణయించుకున్నపుడు హఠాత్తుగా అఖండ విజయం లభించిన చక్రవర్తిలా అతని మొహం వెలిగిపోయింది. ప్రేమ చేతిని అందుకుని మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు హరి. "ఇదే నేను ఇవాళ నీకిచ్చే రాఖీ బహుమానం" అని వెళ్ళిపోయాడు. హరి వెళ్ళిపోంగానే రెండు చేతుల్లో మొహం దాచుకుని బావురుమంది ప్రేమ.

చక్రవర్తికి అసలు సంగతేమిటో అర్థమయింది. వెక్కి వెక్కి ఏడుస్తున్న ప్రేమను చూస్తూ అన్నాడు, "నే నెన్నిసార్లు చెప్పానమ్మా నీకు? అతని అసలు ఉద్దేశం తెలుసుకోనిదే గాలిమేడలు కట్టవద్దని.. అన్నీ జాగ్రత్తగా ఆలోచించి చేసే నువ్వు ముఖ్యమైన ఈ విషయంలో మైకంలో ఎందుకు పడిపోయావో నాకు అర్థం కావటం లేదు."

ప్రేమకు హరితో ఉన్న పరిచయం విన్నాక చక్రవర్తి కొత్తలో చాలా ఆనందించాడు. ఇన్నాళ్ళకి ప్రేమకు నచ్చిన వ్యక్తి దొరికాడు కదా అని. కాని అనుకోకుండా కథ అడ్డం తిరిగింది.

ఈ సంఘటన ప్రేమ జీవితం మీద చాలా దెబ్బ తీసింది. ప్రేమతో రాఖీ కట్టించుకున్నాక, హరి తరచు రావటం మొదలెట్టాడు. ఏ భావం లేకుండా ఒక్కసారిగా సోదర వాత్సల్యం రమ్మంటే ఎలా వస్తుంది? ఈ సంఘర్షణ భరించలేక ఎన్నో రాత్రులు ప్రేమ వెక్కి వెక్కి ఏడ్చింది.

అతని మాటలు వింటుంటే, హరిని ఎదురుగుండా చూస్తూంటే ప్రేమకు తన బాధ ఎక్కువైనట్టుగా అనిపిస్తోంది. హరితో జీవితం పంచుకునే అదృష్టం లేదు, అణువణువు క్షణం క్షణం అతని నీడలా ఉండిపోవాలన్న కోరిక ఈ జన్మకు తీరదు అని తల్చుకున్నరోజు ప్రేమకు పిచ్చెక్కినట్టయి పోయేది, ఒక్కొక్కప్పుడు హరిమీద అభిమానం జీవితాంతం నిలబడాలి. కాని విలక్షణమైన ఈ ప్రేమను భరించటం తనకు సాధ్యం కాదు. అన్న అతనుగా, అతనే తనుగా ఊహించుకున్న కల సఫలం కాదు. ఆ మార్గం శాశ్వతంగా మూసుకుపోయింది. అది తలుచుకున్నప్పుడల్లా ప్రేమకు చచ్చిపోవాలన్నంత వేదన కలిగేది.

ప్రేమలో జరిగే ఈ సంఘర్షణ హరికి తెలియదు. తను కోరిందే కాని ఎదుటివారి అభిప్రాయం తెల్సుకుండా గ్రహించే శక్తి హరికి లేదు.

హరి ఒకరోజు హడావిడిగా వచ్చి అడిగాడు "ప్రేమా! ఏమిటి నెల్లాళ్ళ సెలవు పెట్టా

వుటు? ఏమైనా విశేషమా! ఇంటి కెళ్తున్నావా?"

"ఏం లేదుహరీ! ఒంట్లో బావులేదు. కొన్నాళ్ళు రెస్ట్ తీసుకుందామని..."

హరి ప్రేమను పరిశీలనగా చూసాడు. "అవును నిజమే. నేను గమనించలేదు కాని చాలా చిక్కిపోయావు. రోజూ రెండు పూటలా పళ్ళరసం తాగు. టానిక్స్ తీసుకో. గంటకోసారి హార్లిక్స్ తీసుకో. బికాం‌ప్లెక్స్ ఇంజక్షన్ తీసుకో. నెల్లాళ్ళు తిరిగే సరికి లావుగా బలంగా తయారవు. వచ్చే మా బావగారిని ఒకే ఒక మొట్టికాయతో ఠంగ్‌మనిపించేలా తయారవ్వాలి".

మెడికల్ ప్రెస్క్రిప్షన్ చదివినట్టుగా చదువుతూ ఉంటే ప్రేమకు నవ్వొచ్చింది.

హరి కోపంగా చూసాడు. "నీకు నవ్వుగానే ఉంటుంది. నీ దగ్గర కూర్చుని పట్టుకారుతో నీ గొంతులో పోయకపోతే చూడు. నా సంగతింకా నీకు తెలీదు."

ప్రేమ నవ్వింది. "నా ఆరోగ్యం పాడవుతే నీకేం? నా ఆరోగ్యం పాడుచేసుకోవటానికి నాకు అన్ని హక్కులూ ఉన్నాయి."

"బాగుచెయ్యటానికి నాకు సర్వాధికారాలూ ఉన్నాయి." హరి హఠాత్తుగా అన్నాడు. "ప్రేమా! నువ్వు నవ్వి ఎన్నాళ్ళయిందో తెలుసా! ఇదివరకులా లేవు ఎలాగయినా! నువ్వు ఎప్పుడూ నవ్వుతూ వుండు ప్రేమా! నీ నవ్వుతో ఎదుటి వారికి ఎంత శక్తి వస్తుందో తెలుసా? ఐ షుడ్ సి యూ ఆల్వేస్ ఇన్ హాపీ మూడ్స్ మై డియర్!"

ప్రేమ గంభీరంగా అయిపోయింది.

# ప్రేమించు ముక్తికై

సాయంత్రం వేళ విశ్రాంతిగా వాలు కుర్చీలో పడుకున్న ప్రేమ అడుగుల చప్పుడుకి కళ్ళు తెరిచింది.

"ప్రేమా!" సుధారాణి లోపలికివచ్చింది. ఆవిడ వెనక పదిహేను సంవత్సరాల కుర్రాడున్నాడు.

"దీపూ!" ప్రేమ పిలిచింది.

ఆ కుర్రాడు పిలుపు వినిపించిన వైపుగా తడుముకుంటూ వచ్చాడు. ప్రేమ చేతులు పట్టుకుని బావురు మన్నాడు. ప్రేమ ఖాదీ చేతులు ప్రేమగా నిమిరింది.

"ఏడవకు దీపూ! నీకేం భయంలేదు. నువ్వు నా దగ్గరే ఉందువుగాని. నేను బతికున్నంత కాలం నీకు దిగులక్కర్లేదు."

"ఏమిటిది ప్రేమా! ఇంత లాంగ్ లీవ్ తీసుకున్నావు?" సుధారాణి అడిగింది.

ప్రేమ పేలవంగా నవ్వింది; "లీవ్ తర్వాత రిజైన్ చేదామనుకుంటున్నాను సుధా!"

సుధారాణి ఎగిరిపడింది, "వాట్? నీకేమైనా మతి పోయిందా? ఇంకో ఏడాది పోతే హెడ్ ఆఫ్‌ది డిపార్టుమెంట్ అవుతావు తెలుసా? ఉన్నవాళ్ళలో సీనియర్‌ని."

"నాకు ఉద్యోగమీద ఇంటరెస్ట్ పోతోంది సుధా! అంత రెక్‌లెస్‌గా ఉద్యోగం చేయటం నాకిష్టంలేదు."

"వాట్ నాన్సెన్స్ ప్రేమా! కారణం లేకుండా ఎందుకిలా నిర్ణయించుకున్నావు? తరువాత ఉద్యోగం దొరకటం ఎంత కష్టమో తెలుసా నీకు?"

"నేను ఉద్యోగం చేయదల్చుకోలేదు సుధా! నాకున్న డబ్బు చాలు. నాకు రాను రానూ జీవిత మంటే విరక్తి కలుగుతోంది. మా అన్నయ్య గోదావరి జిల్లాలో గోదావరి ఒడ్డున ఆ మధ్య స్థలం కొన్నాడు. అది నా పేర రాయమని అడుగుదామనుకుంటున్నాను. అక్కడ ఓ చిన్న కుటీరం లాంటిది వేసుకుని ఉంటాను. నాకు సాయం దీపూ ఉంటాడు."

సుధారాణి తెల్లబోయింది; "పెళ్లి లేకుండా అలా ఒంటరిగా ఎన్నాళ్ళో బతకలేవు ప్రేమా! ఎప్పటికయినా అది నీకు తెలుస్తుంది. ఎప్పుడో ఒకప్పుడు నీ ఒంటరితనానికి బాధ పడాల్సి వస్తుంది."

ప్రేమ మాట్లాడలేదు ఎవరు చెప్పినా అదే కాని తన మనస్సు ఎవరి మీదా లగ్నం కావటంలేదు.

సుధారాణి చాలాసేపు కూర్చుని వెళ్ళిపోయింది. ఎవరి నిర్ణయాలతో పనిలేని కాలం మరో రెండు నెలలు ముందుకు జరిగింది.

హరి ఎదుట కూర్చుని నిర్వికారంగా మాట్లాడ గలగటానికి ప్రేమ తనశక్తినంతా కూడదీసుకుంది. మనుషుల సాంగత్యంలో పొందలేని విశ్రాంతి వేదాంతంలో లభించింది. ప్రేమ మనస్సులోని విషాదపు తెరలు ఒక్కొక్కటే కరిగించినట్టుగా తొలగిపోసాగాయి.

రామకృష్ణ మిషన్‌కి వెళ్ళి నడిచి వస్తున్న ప్రేమ పక్కగా ఓ నీలం రంగు ఫియట్ కారు వచ్చి నింపాదిగా ఆగింది. ఎవరా? అని చూస్తున్న ప్రేమకు డ్రైవింగ్ సీట్లో కూర్చున్న హరి కనిపించాడు నవ్వుతూ ఎప్పుడూ పైజమా లాల్చీలో సింపుల్‌గా వుండే హరి ఫుల్ సూట్‌లో ఉన్నాడు.

"ఏమిటండోయ్ చెల్లెమ్మగారూ! నడిచి వస్తున్నారు? ఎక్కడ నుండి?" ఫ్రంట్ డోర్ తెరుస్తూ అన్నాడు.

ఆ పిలుపుకి ఉలిక్కి పడ్డట్టయింది ప్రేమ. క్షణంలో సర్దుకుని లోపలికి వచ్చి కూర్చుంటూ అంది; "బావుంది రోజూ

(36 వ పేజీ చూడండి)



విమానంలో వెళ్తున్నానేమిటి? లేకపోతే మన్వేమన్నా గుర్రంబండి పంపిస్తున్నావా?"

హరి నవ్వాడు. "నువ్వు ఊఁ అంటే ఈ క్షణం నుండి ఈ కారు నీదే ప్రేమా! నాకీ ప్రపంచంలో నీ తర్వాతే ఏదయినా!"

హరి చేతిని ఆప్యాయంగా నొక్కి వదిలేసింది ప్రేమ. "ఏమిటి కథ! సూటూ బూటూ వేసావు?"

"ఏం చేస్తాం! ఈ రోజునుండీ సంకెళ్ళు

# ప్రేమించు ముక్తికై

(18 వ పేజీ తరువాయి)

వేసేశారు నాన్నగారు. బిజినెస్ పూర్తిగా నన్నే చూసుకోమన్నారు. మొదటి సారిగా ఆఫ్ఫీసులో జాయినవుతూనే కంపెనీ డైరెక్టర్స్ మీటింగ్‌కి వెళ్ళి వస్తున్నాను. విష్ మీ బెస్ట్ ఆఫ్ లక్."

"అలాగా! బెస్ట్ ఆఫ్ లక్" ప్రేమ నవ్వింది.

"దట్స్ గుడ్!" హరి ప్రేమని దింపి కారు రివర్స్ చేసాడు.

"అదేమిటి! వెళ్ళి పోతున్నావేం? లోపలికి రా!" ఇబ్బందిగా బుర్ర గోక్కున్నాడు హరి "సరే పద! పొద్దుటి నుండీ ఇంటి మొహం చూడలేదు."

దీపూ మెట్లమీద కూర్చుని విదుర చదువుతున్నాడు.

అడుగుల శబ్దం విని "అక్కా!" అని పిలిచాడు. "ఆ! నేనే దీపూ! రెండు కప్పులు కాఫీ చేస్తావా?"

"అలాగేనక్కా!" దీపూ లోపలికివెళ్ళాడు.

"ఎవరీ అబ్బాయి?" హరి అడిగాడు.

"మా కాలేజ్‌లో లేబొరేటరీ అటెండరు తమ్ముడు. ఒక ఆక్సిడెంట్‌లో చిన్నప్పుడే కళ్ళు పోయాయి వాళ్ళన్న తప్ప ఎవరూ లేరు. పెళ్ళయ్యాక వాడి సంసారం వాడే పోషించుకోలేక పోతున్నాడు. వాళ్ళ వదినకు వీడంటే గిట్టదు. వాళ్ళన్నతో లేనిపోనివి చెప్పి వీడిని బయటికి తరిమేసారు. సుధారాణి దగ్గర కొచ్చి వాడు బావురుమన్నాడు. ఇదివరకే నాకు వీడు తెలుసనుకో. సరే! నాకూ ఎలాగో మనిషి కావాలి కదా అని పెట్టేసుకున్నాను. కళ్ళు కనపడవన్నమాటే కాని అన్ని పనులూ చేస్తాడు వంట కూడా చక్కగా చేస్తాడు. వాడు వచ్చాక మంచి కాలక్షేపం అనుకో నాకు."

దీపంలా ఉన్న ఆ అబ్బాయికి చూపు లేదంటే జాలి వేసింది హరికి. కాఫీ తాగి వెళ్ళిపోయాడు హరి.

"ప్రేమా!

శూన్యంలోకి చూస్తూ కూర్చున్న ప్రేమ వెనక్కి తిరిగి చూసింది. చక్రవర్తి లోపలికి వచ్చాడు. విరాగిలా కూర్చున్న ప్రేమను చూసేసరికి చక్రవర్తికి బాధని పించింది.

ఉదయం ప్రేమ పేర రిజిస్టర్ చేయించిన కాయితాలు చక్రవర్తి ప్రేమకు అందించాడు.

"... ఏమిటిది ప్రేమా!" ... అడిగాడు.

"... నేనెంతో ఆలోచించి ... ఈ ... చేస్తున్నాను"

చక్రవర్తిని చూసాడు, "మరో అభిప్రాయం మనస్సులో పెట్టుకుని రాఖీ కట్టి పొరపాటు చేసావు ప్రేమా! ఎప్పటి


ఇంకా పొడుగు ఎదగండి

2"—8"



నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఎక్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ, పురుషులకు ఎల్ల గను అనువైనది. గిని వంటి కోర్సు, ఈ పుస్తకం మరోకటి ఎంతమాత్రం లేదు. వివరములు హిందీలోగాని, తెలుగులోగాని ఉచితం

TOTAL HEALTH (P.M.)
KINGSWAY DELHI 110009.

డా. ..., B.A సెక్స్ స్పెషలిస్ట్



వైద్య విద్వాన్ — వైద్యాచార్య హస్త ప్రయోగం నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్కలనము, స్వప్నస్ఖలనము సుఖరోగములకు, దీర్ఘ వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్,

...బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700

భారత్ ఎంటర్‌ప్రైజెస్ (రిజిష్టర్డు)

ఫైనాన్స్ & సేవింగ్స్

మిహిజామ్ — 815354 (బీహార్)

"బీహార్ గ్రూపు"లో మీ పేరు నమోదు చేయించుకోండి. మీరు చేయవలసిందల్లా ప్రతినెల రూ. 25/- చొప్పున 20 నెలలు మాత్రమే చెల్లించాలి మీకు ఒక నంబరుగల పాస్‌బుక్ పంపబడును. ఆపాస్‌బుక్ మీకు 60 నెలలు స్కీము చివరవరకు ఉండును.

ప్రత్యేక ఆకర్షణలు

(1) ఋణసౌకర్యం — ప్రతిసభ్యునకు రూ 5000 (ఐదువేలు) వరకు కంపెనీ ఋణం మంజూరు చేయును. ఎలాంటి సెక్యూరిటీలు అవసరముండదు సభ్యునిగా చేరినవెంటనే ఋణము కొరకు అప్లికేషను పెట్టుకోవచ్చును. (31—7—78 ... ఈ ఋణసౌకర్యం లభించును.) లోను కొరకు పూర్తి వివరములు ... పంపబడును

(2) మీరు చెల్లించు సొమ్మునకు ... గ్యారంటీగలదు

(3) మొత్తం బహుమతులు రూ. 38,40,000 ... — 99,999 మొత్తం బహుమతుల సంఖ్య — 48,300 (...)

నేడే మీ సభ్యత్వపు మొదటినెల సొమ్ము రూ 25/- సెంట్రల్ బ్యాంకు డ్రాఫ్టు /I P O / M O ద్వారా

M/s. BHARAT ENTERPRISES,
(P O) MIHIJAM 815 354 (Bihar) నకు పంపండి

... 2000 ... ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే.

కాగా నా హరి ఒప్పుకునేవాడేమో! నీ ప్రేమని అనవసరంగా వృథాచేసుకున్నావనిపిస్తోంది.''

ప్రేమ తల అడ్డంగా తిప్పింది. "నువ్వు పొరపాటు పడ్డావురా. నాకు హరి కోరిక కాదనేశక్తి లేదు. అయినా ప్రేమకు వృధా ఏమిటి? ఆ ఆరాధన ఎప్పటికీ సత్యమే; ప్రేమ అనంతమైనది. దాని రూపం తెలుసుకోవటం చాలాకష్టం. అందులోనుండి మనం శారీరక సుఖం ఆశిస్తే బాధ కాని, దానిలోనుండి మనం పొందే మానసికానందం అనిర్వచనీయం. నిష్కల్మషమైన, నిరాసక్తమైన నిస్వార్థమైన ప్రేమలో దుఃఖానికి తావులేదు. కాంక్షకు ఆస్కారం లేదు నిజమైన ఆ అనురాగం అలా సజీవ చైతన్య స్రవంతిలా ప్రవహిస్తూనే ఉంటుంది ఏదో సుఖాన్ని కాంక్షించి, ఏదో ప్రయోజనాన్ని ఆశించి ప్రేమించినంత కాలం ఆ పరిధి చాలా ఇరుకుగా ఉంటుంది అందులో విశాలత్వం లేదు. కాని అద్భుతమైన శక్తిగల ఈ ప్రేమను ఒకే వ్యక్తి మీద బంధించకుండా ఉంటే ఆ పరిధి ఇంకా విశాలం అవుతుంది. విశాలమైన ఆ పరిధిలో సుఖం లేక పోవచ్చు కాని దుఃఖం ఉండదు. ప్రశాంతత ఉంది.

భగవంతుని సృష్టిలో "ప్రేమ" అన్నది మానవునికి అపురూపమైన వరంరా! నేనేమీ సన్యసించటం లేదే నువ్వంత బాధపడటానికి?... ఆ మాట ఎత్తటానికి కూడా నాకు అర్హత లేదు. సన్యాసి నవటానికి నాకు కోరికలు నశించ లేదు. మమకారం చావలేదు. నాకు అందరి అభిమానం కావాలి. నీ ప్రేమ లేనిదే బతుక లేను. హరి అనురాగం లేనిదే జీవించలేను. కాకపోతే ఇప్పట్లో పెళ్ళి ఊసు ఎత్త నన్నాను. మనసులో ఎవరినో ఉంచుకుని మరెవరినో చేసుకోవటం నావల్లకాదు. నాతోపాటు ఏమీ తెలీని మరోవ్యక్తిని బాధకు గురిచెయ్యటానికి నాకు హక్కులేదు. హరి పట్ల నా అభిమానం, ప్రేమ పవిత్రమైనవిరా! అని అపరాధంగా ఇంకొకరి దృష్టిలో పరిగణింప బడటం నేను భరించ లేను. అది అర్థం చేసుకునే వాళ్ళు చాలా తక్కువ మంది ఉంటారు. కనక నన్నిలా వదిలెయ్యి. నా జీవితానికి లక్ష్యం ఉంది. దీపూ జీవితాన్ని ఒకనాటికి తెస్తాను. ఒక్క మనిషికైనా నావల్ల తృప్తి కలిగితే అంతకంటే ఏం కావాలి?''

స్పష్టంగా స్థిరంగా ఉన్న ప్రేమ మాట లకు చలించి పోయింది చక్రవర్తి హృదయం.

ప్రేమ నిట్టూర్చింది. రేడియోలో ఒక పాట వస్తూ ఉంటుంది విన్నావా! "జన్మ మెత్తితిరా! అనుభవించితిరా! బతుకు సమరములో పండి పోయితిరా!'' అంటాడు. అలా అనిపిస్తోంది నాకు నేను అనుకున్న చదువు చదివాను ఉద్యోగం చేసాను. జీవితంలో అనుకున్నవన్నీ జరుగు తున్నాయని మురిసి పోయాను అన్నీ విజ యాలే కల్గుతూంటే జీవితానికి రెండోపక్క చూడలేముట. అప్పుడప్పుడు అపజయాలు కూడా కలుగుతూ ఉండాలి. అందుకే భగ వంతుడు నా ప్రేమకు ఈ విధమయిన ముగింపు కలిగించాడు. ఒకటి మాత్రం నిజం.

> "పలు పెరుంగక బ్రతికి కలికి
> ముడిసే కన్న
> పలిసి ఫలమొక్కంది పిలపింప మేలురా
> ... ... ... ... ... ...
> ప్రేమకన్నను ఎక్కువేముందిరా
> విల్లు కొమ్ము పదవులకన్న ప్రేమ
> ఎక్కువరా :"

అన్నారు బసవరాజు అప్పారావుగారు. అలాంటి నిజమైన వలపేమిటో తెలిసింది. అది మనస్సుని వెలిగిస్తుంది. కాకపోతే నా దురదృష్టం కొద్దీ అది సఫలం కాలే దనుకో. కానీ ఆ భావమే, ఆ ఊహలే జీవి తాన్ని నడిపిస్తాయి "ప్రేమించు యిజముకై, ప్రేమించు ముక్తికై, ప్రేమించు ప్రేమకై... అన్నట్లు ప్రేమ దేనికోసమైనా కావచ్చు. దానికి పరమార్థం వుంది. ప్రేమ వెంబడే సంపూర్ణానందం ఉంది. ఆ ఆనందంలో, నిజమైన ఆ ప్రేమకు ఇహపరమైన కాంక్షలకు తావు ఇవ్వకపోతే అసలైన ప్రేమ స్వరూపానికి సంపూర్ణత్వం సిద్ధించి నట్లే. అలాంటి సంపూర్ణతకే నేను ప్రయత్నం చేస్తాను. అదే నా కోరిక.''

ప్రేమ మాటలు వింటూంటే నిండు ఏళ్ళ అనుభవజ్ఞులు చెప్పిన మాటల్లా ఉన్నాయి. ఒక్కోసారి జీవితంలో ఒక చిన్న సంఘటన ప్రభావం అనంతంగా ఉంటుంది. దాని బలం నుండి తప్పించుకోవటానికి బల హీనుడవుతాడు మానవుడు.

ప్రేమ నిర్ణయం విన్న హరి నిర్ఘాంత పోయాడు. పెద్దగా దెబ్బలాటకు దిగాడు. అన్ని తిట్లూ మౌనంగా భరించింది ప్రేమ.

"నువ్వు నా నిర్ణయం మార్చలేవు హరీ! నీకు ఇంకా చేతనయితే మా ఆశ్రమానికి ఆర్థిక సహాయం చెయ్య ధన్యురాలిని.''

హరి ప్రేమ వద్దన్నా వినకుండా తన వ్యాపారంలో వచ్చే లాభంలో ఏటా నాలుగో వంతు ప్రేమ ఆశ్రమానికి చెందేలా రాసి ఇచ్చాడు.

ఆశ్రమం తయారవగానే ప్రేమ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చింది.

ప్రేమ స్టేషన్‌కి బయలుదేరింది హరి దాదాపు పిచ్చి స్థితిలో ఉన్నాడు. చక్రవర్తి పైకి మాత్రం నిశ్చలంగా ఉన్నాడు. లోపలి సంఘర్షణ దేవుడికే తెలుసు.

ప్రేమ ఒక ప్యాకెట్ హరి చేతిలో పెట్టింది. "ఇది నా బహుమతి హరీ నీకు! నా ట్రైను వెళ్ళిపోయాక విప్పి చూడు'' అంది

పూర్తిగా వేరయిన జీవితంలోకి తీసు కెళ్తున్న రైలు నెమ్మదిగా ప్లాట్‌ఫాం వదిలేసి వేగం పుంజుకుంది.

హరి పాకెట్ విప్పాడు. రవీంద్రుని "వేర్ వెల్ మై ఫ్రెండ్!'' బంగారురంగు అక్షరాలతో ఇలా రాసి ఉంది ముందు పేజీలో.

"నువ్వు వెలిగించిన అనురాగ జ్యోతి వెలుగులో నడవటానికి ప్రయత్నించేస్తాను. నీ ప్రేమతో ప్రేమగా నిలిచిపోతాను. నీ సుఖమే నే కోరుతున్నా! నిను వీడి అందుకే వెళుతున్నా! ఇట్లు

— నీ ప్రేమ...''

*(అయిపోయింది)*

[ఈ కథలో పాటలు రాయటానికి సహాయం చేసిన "రంగ సాయికి" నా కృతజ్ఞతలు.]

**గమనిక**

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.